నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 24  సంచిక : 28  గురువారం, అక్టోబర్ 23, 2025 ,  పేజీలు - 12  వెల : 2/-

### తెలంగాణలో రవాణాశాఖ చెక్‌పోస్టుల ఎత్తివేత

**హైదరాబాద్, అక్టోబర్ 22:** తెలంగాణలో రవాణాశాఖ చెక్‌పోస్టులు తొలగిస్తూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని చెక్‌పోస్టులను ఎత్తివేయాలని కమి షనర్ ఆదేశాలు జారీ చేసింది. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాల యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో చెక్కు పోస్టు లు ఎత్తివేస్తూ జీవో జారీ చేశామన్నారు. చెక్‌పోస్టుల రద్దు చేస్తూ ప్రజల్లో అవగాహన కలిగించేందుకు.. ట్రాన్స్‌పరెంట్‌గా ఆన్‌లైన్‌లో జరగడానికి జరగడానికి చెక్ పోస్టులను రద్దు చేస్తూ రెండు నెలల కిందట నిర్ణయం తీసుకొని.. ఈ రోజు పూర్తిగా మూసి వేస్తూ అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఈవీ పాలసీ తీసుకొచ్చిన తర్వాత రూ.577 కోట్ల టాక్స్ ప్రభుత్వం మినహా యించిందన్నారు. ఇవీ వెహికిల్ అమ్మకాల షేర్ నుంచి 0.03 నుంచి 1.13 షేర్ పెరిగిందన్నారుఢిల్లీలో పొల్యూషన్‌లో ఉండే పరిస్థితి లేదని.. ఇక్కడ అలాంటి పరిస్థితి లేకుండా ఉండడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామన్నారు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155




## అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి

**తిరువనంతపురం,అక్టోబర్ 22:** కేరళ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు అంతకుముందు శబరిమలకు వెళ్తున్న క్రమంలో రాష్ట్రపతి పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఆమె హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ప్రమదం ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా హెలిప్యాడ్ కుంగిపోయింది. హెలికాప్టర్ చక్రం హెలిప్యాడ్ కాంక్రీట్‌లో కూరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిచేశారు.



## రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:**అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం మిగతా2లో...



## తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

- సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

**హైదరాబాద్,అక్టోబర్22:**తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశి ంచారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే మిగతా2లో...

# ఇద్దరి కన్నా ఎక్కువైనా'..
# ఇక పోటీకి సై!

గవర్నర్ ఆమోదమే తరువాయి..30 ఏళ్ల నిబంధనకు తెర

ఆర్డినెన్స్ జారీపై నేడే తెలంగాణ కేబినెట్ నిర్ణయం

ఇద్దరు పిల్లలు అంతకంటే ఎక్కువ సంతానం కలిగిన వారికోసం చట్ట సవరణ కోసం ఆర్డినెన్స్ జారీపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటుంది.అనంతరం గవర్నర్ ఆమోదానికి పంపనున్నారు.





**హైదరాబాద్,అక్టోబర్22:** తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయ ంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై మిగతా2లో...



## త్వరలోనే చోక్సీ అప్పగింత

- కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం మిగతా2లో...

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

- దౌర్భగ్యస్థితి కాంగ్రెస్ సర్కారు : బండిసంజయ్ ఫైర్




**హైదరాబాద్,అక్టోబర్22:** పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మిగతా2లో...

## గాలి మాటలతో ఎంతకాలం మోసం

- మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్22:** రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యా యులు, ఉద్యోగుల హక్కులు మిగతా2లో...




## సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ

## రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి




- ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు సిద్ధం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్



**హైదరాబాద్,అక్టోబర్22:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మిగతా2లో...

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు రానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్‌లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

(మొదటి పేజీ తరువాయి)

మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ

హైదరాబాద్,అక్టోబర్22: రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమ్రతపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమ్రతా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమ్రతా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హావాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రతా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.


## గాలి మాటలతో ఎంతకాలం మోసం

(మొదటి పేజీ తరువాయి)

మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

## చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్,అక్టోబర్22: పండగల సందర్భంలో చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి- దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్-చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి- దనపూర్ (07049), 27న దనపూర్-చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ,



## రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

/హైదరాబాద్,అక్టోబర్22: గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్,అక్టోబర్22: నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి,మేడ్చల్,వికారాబాద్, నాగర్ కర్నూల్, నారా యణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని

## రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనై నా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తా యి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## త్వరలోనే చోక్సీ అప్పగింత

(మొదటి పేజీ తరువాయి)

చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-, 201, 409, 420, 477కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకుపైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## ఇద్దరి కన్నా ఎక్కువైనా'.. ఇక పోటీకి సై!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్‌ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్‌ఆర్‌ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తుచేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ధి పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు.

## జంటజలాశయాలకు వరదనీరు

### - రెండు గేట్లు ఎత్తి నీటి విడుదల

హైదరాబాద్,అక్టోబర్22:జంట జలాశయాలు మరోమారు నిండుకుండల్లా కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు మరోసారి నిండాయి. వికారాబాద్, తాండూర్, మోమిన్?పేట, మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా ఇన్‌ఎలో వస్తున్నది. వరద

# గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం










**చర్చ:- కరీంనగర్. గోదావరి ఖని :** సమాజాభివృద్ధికి , నేరా నియంత్రణ కి యువత పోలీస్ తో భాగస్వామ్యం కావాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారి ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ గార్లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ... రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు ఏ విధంగా పనిచేస్తుంది ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయం లోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖ లో పనిచేయడానికి ఇష్టం తో ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ గారు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యత గా వ్యవహారిస్తూ ముందుకు వచ్చి పోలీస్ కి సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి అంతర్గం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి
- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం..
- రైతులకు అందుబాటులో కేంద్రాల ఏర్పాటు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కనగర్తిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం







**చర్చ:- కరీంనగర్. రాజన్న సిరిసిల్ల :** ధాన్యం దళారులకు విక్రయించవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామం, చందుర్తి మండలం సనుగులలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వట్టిమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. కనగర్తి గ్రామంలో రైతుల సంఖ్య ఎక్కువని, వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

### ■ రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ..

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే%వ% ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూలవాగు, పెంటివాగుపై బ్రిడ్జిలు నిర్మిస్తామని విప్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య, చెలకల తిరుపతి, వైస్ చైర్మన్లు తాళ్లపల్లి ప్రభాకర్, బొజ్జ మల్లేశం, కోనరావుపేట ఫ్యాక్స్ ఛైర్మెన్ బండ నర్సయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు "బుధవారం బోధన"

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన










**చర్చ:- కరీంనగర్ :** విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

### ■ విద్యార్థులతో కలిసి భోజనం

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.

# నూతన బస్ సర్వీస్ ను ప్రారంభించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ





**చర్చ:- కరీంనగర్ :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో హుజురాబాద్ బస్ డిపో పరిధిలోనీ జమ్మికుంట నుండి బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వెళ్ళే నూతన బస్ సర్వీస్ ను ప్రారంభించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్. భారీగా హాజరైన బేతిగల్ గ్రామస్థులు. 30 ఏళ్ల తర్వాత గ్రామానికి బస్ సౌకర్యం కల్పించడంతో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న గ్రామస్థులు. దీనికి కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రులకు,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు..

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసులకు వ్యాసరచన పోటీలు

**- పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**





**చర్చ :- కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి "పనిప్రదేశంలో లింగ వివక్ష" అనే అంశంపై, ఎస్సై మరియు ఆపై స్థాయి అధికారులకు "నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు మరియు విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.


# వేములవాడ మండలంలోని రుద్రవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు





**చర్చ :- కరీంనగర్.రాజన్న సిరిసిల్ల :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల గారు వేములవాడ మండలంలోని రుద్రవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో హాజరు రిజిస్టర్ను పరిశీలించి సిబ్బంది సమయ పాలన పాటించాలని హెచ్చరిస్తూ, కేంద్ర ఆరోగ్య పథకాల అసంక్రమిత వ్యాధుల, టిబి, ఎం సి హెచ్, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు అందించే ఆరోగ్య సేవల రికార్డులను పరిశీలించి, అయోడైజ్డ్ ఉప్పు ఉపయోగించడం వల్ల థైరాయిడ్ సమస్యలు నివారించవచ్చని , మాత శిశు సంరక్షణ లో గర్భిణీ స్త్రీలను గుర్తించి రికార్డులలో నమోదు గర్భిణీ స్త్రీల చెకప్ లు అందించవలసిన ఆవశ్యకతను అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని, షుగర్, బిపి, టిబి లాంటి దీర్ఘకాల వ్యాధులకు సరైన సమయంలో మందులు పంపిణీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని సిబ్బందికి దిశా నిర్దేశించినారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ విక్రమ్, సిహెచ్ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధిలైట్లు ఏర్పాటు చేయండి స్థానికులు పాముల భయంతో భయభ్రాంతులు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం వెల్ఫేర్ సెంటర్ ప్రాంతంలో నెలల క్రితమే రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటికీ వాటికి వీధిలైట్లు అమర్చక పోవడంతో రాత్రివేళల్లో ఆ ప్రాంతం చీకటిలో మునిగిపోతోంది. దీంతో స్థానికులు రాకపోకలకు భయపడుతున్నారు. ఇటీవల పాములు సంచరిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి పక్కనే ఉన్న సింగరేణి క్వార్టర్స్ ప్రాంత నివాసితులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. స్థానికులు అధికారులు తక్షణమే స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# సీఎం సహాయనిధి దరఖాస్తులు అందచేత



**చర్చ, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్లోని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం స్వీకరించిన 120 దరఖాస్తులను బుధవారం సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబం సీఎం సహాయనిధి ద్వారా ఉపశమనాన్ని పొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని, వారికి ప్రభుత్వ నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు





- రైతులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచన

చర్చ:- కరీంనగర :దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం బెజ్జంకి మండలంలోని తోటపల్లి, ముత్తన్నపేట, కల్లేపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. తేమ,తరుగు పేరుతో కోతలు ఉండవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తేమ,తరుగు పేలిట భారీగా కోతలు విధించి రైతులకు నష్టం చేకూర్చారన్నారు. అలాంటి పరిస్థితి కాంగ్రెస్ పాలనలో లేదన్నారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన నిర్ణీత గడువులోగా రైతు ఖాతాల్లో చెల్లింపులు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి మద్దతు ధర పెంచడమే కాకుండా సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 24 న ఇందిరాపార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి

**– బీసీ ఇంటలెక్చువల్స్ (బీసీఐఎఫ్) జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్**



నల్లగొండ జిల్లా :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై, బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగం 9 వ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్ తో "42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి" మరియు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో అక్టోబరు 24 వ తేదీన (శుక్రవారం) ఉదయం 10 గంటల నుండి హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద జరిగే "మహాధర్నా" కు నల్లగొండ జిల్లా నుంచి బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోఆరి ్టేటర్లు, నాయకులు, బీసీ సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకు రిజరేవ్షన్లు కల్పించడంలో అన్ని పార్టీలలో చిత్తశుద్ధి లోపించిందని, కేవలం జీవోలతో రిజర్వేషన్లు సాధ్యం కాదని, రాజ్యాంగం 9 వ షెడ్యూలులో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చితేనే చట్టబద్ధత ఉంటుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి జరుగుతున్న పరిణామాల దృష్ట్యా బీసీ జేఏసి ఆధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలోని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి తో కలిసి ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని, ఈ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జరిగే మహాధర్నాలో వేలాదిగా బీసీ శ్రేణులు హాజరవ్వాలని కోరారు. తగు న్యాయం జరగనట్లయితే బీసీ ల రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం శుక్రవారం మహాధర్నా పోస్టరునుఆవిష్కరించారు .ద

ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్లు నకిరేకంటి కాశయ్య గౌడ్, దొమ్మాటి అంజయ్య ప్రజాపతి, చామల చంద్రశేఖర్, వైద్యుల యాదగిరి, రేగట్టే సైదులు, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయ కులు తలారి రాంబాబు, శ్రీనివాస్త దితరులు పాల్గొన్నారు ఇట్లు నేలపట్ల చంద్రశేఖర్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి, నల్లగొండ జిల్లా

## రిటైర్మెంట్ డబ్బులు రాక మనోవేదనతో మృతి చెందిన వారికి నివాళి




చర్చ, సత్తుపల్లి:ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు అందక బలవన్మరణం చెందిన విశ్రాంత ఉద్యోగులకు నివాళి ఘటించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో కొవ్వత్తులు వెలిగించి మరణించిన వారి కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విశ్రాంత ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ఈ కారణంగా ఏళ్ళ తరబడి అవసరాలకు డబ్బులు అందక అనారోగ్యాలకు గురి కావడమే కాకుండా ఇళ్ళు వదిలి వెళ్తున్నారని, కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 21 చట్టం ప్రకారం ప్రతివ్యక్తి జీవించే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. న్యాయస్థానాలు అనేక పర్యాయాలు విశ్రాంత ఉద్యోగులకు వెంటనే వారి ఆర్థిక ప్రయోజనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ తీర్పులు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. సకాలంలో కోర్టు తీర్పులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, డి. కృష్ణయ్య, బి.దాసు, నర్సయ్య, సాంబశివరెడ్డి, మల్లికార్జునరావు, జి.కృష్ణయ్య, ఎం.అప్పారావు, ఆంజనేయశాస్త్రి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ప్రజల భాగస్వామ్యం కోసం పోటీల ప్రకటన

- ప్రజల భాగస్వామ్యం కోసం విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన, ప్రజలకు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు
- పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్.



చర్చ:- కరీంనగర్ :పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేందుకుగాను మరిన్ని పోటీలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

**విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు:**

- ఈ రోజు (అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు) అన్ని రకాల విద్యార్థులందరికీ ఆన్‌లైన్ ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించబడుతున్నాయి.
- అంశం: "డ్రగ్స్ నిర్వహణ: నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు"
- పోటీలు తెలుగు, ఉర్దూ మరియు ఇంగ్లీష్ మూడు భాషల్లో నిర్వహించబడతాయి.
- విద్యార్థులు రాసిన వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీ వరకు ఈ క్రింది ఆన్‌లైన్ లింక్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చు:
- ప్రతి భాష నుండి కమీషనరేట్ లెవెల్ టాప్ ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేయబడును.
- షార్ట్ ఫిల్మ్ పోటీలు మరియు ఫోటోగ్రఫీ కాంపిటేషన్ (పోలీసులకు సంబంధించినవి):
- ప్రజలందరికీ పోలీసులకు సంబంధించిన అంశాలపై షార్ట్ ఫిల్మ్ పోటీలు మరియు ఇటీవల తీసిన పోలీసులకు సంబంధించిన ఫోటోగ్రఫీ కాంపిటేషన్ కూడా నిర్వహించబడుతుంది.
- పోటీదారులు తమ షార్ట్ ఫిల్మ్ మరియు ఫోటోలను ఈ రోజు (అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు) కమీషనరేట్ లోని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో గల ఐటీ కోర్ కార్యాలయం నందు అందజేయవచ్చు.
- ఈ పోటీలలో కూడా కమీషనరేట్ లెవెల్ టాప్ ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేయబడును.


పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ కోరారు.

## కరీంనగర్ జాగృతిలో మహిళల చేరిక



చర్చ :- కరీంనగర్ :ఈరోజు కరీంనగర్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బ్యూటీ అసోసియేషన్ అధ్యక్షురాలు రూప తోపాటు పలువురు మహిళలు జాగృతిలో చేరడం జరిగింది భవిష్యత్తులో కవితక్క నాయకత్వంలో పనిచేస్తామని మహిళగా కవిత గారు ఈ సమాజానికి ఎంతగానో సేవ చేస్తున్నారని వారిని చూసి మాలాంటి వారందరము స్ఫూర్తి పొంది జాగృతి ద్వార ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో జాగృతిలో చేరడం జరిగిందని వారు అన్నారు.జాగృతిలో చేరిన వారందరికీ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి కండువాలు కప్పి వారిని జాగృతిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవితక్క జాగృతి సంస్థ ద్వారా చేసే పోరాటాలతో ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఢిల్లీలో పార్లమెంటు సాక్షిగా జంతర్ మంతర్ దగ్గర దీక్షకు పూనుకొని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి మహిళా రిజర్వేషన్ బిల్లు సాధించిన వారి ధైర్యం మనందరికీ తెలిసిందే. దక్షిణ భారత దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళగా జాగృతి అధ్యక్షురాలు కవిత ఉన్నారని, ఇప్పుడు ఉన్న రాజకీయలలో దక్షిణ భారతదేశంలో మహిళా నాయకత్వం లేదని మనకు కవితక్క రూపంలో ఆ లోటు తీరుతుందని హరిప్రసాద్ అన్నారు. తెలంగాణలో జాగృతిని మరింత బలోపేతం చేయడంలో మహిళల పాత్ర కీలకమని కవితక్కను ఆదర్శంగా తీసుకొని చాలామంది మహిళలు జాగృతిలో చేరడం కోసం ముందుకు వస్తున్నారని అలాంటి వారందరినీ జాగృతిలోని ఆహ్వానిస్తున్నామని కవితక్క నాయకత్వంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఈ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంలో 2500 ఇస్తా అని చెప్పి మోసం చేసిన విధానం మీద, అలాగే కళ్యాణలక్ష్మి క్రింద తులం బంగారం ఇవ్వకుండ మోసం చేసిందని, వృద్ధులకు నాలుగు పింఛన్ ఇస్తానని ఎగనామం పెట్టింది. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల ఇవ్వడం లేదు, మహిళ విద్యార్థినిలకు స్కూటీ ఇస్తామని చెప్పి కూడ మోసం చేసిందని మహిళలను ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అటో సంఘం నాయకులు కోత్తురి రఘు, మహిళ నాయకురాలు విజయ, అనుష, కవిత, శ్రీమతి, జ్యోతి, అనిష, రమ్య తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. వి. వాణిశ్రీ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు



చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి :ఈ రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. వి. వాణిశ్రీ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నది అని అన్నారు. ఈ రోజు రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి, డిస్ట్రిక్ట్ అప్రేపియేట్ కమిటీ కి అనుమతించడం కొరకు సిఫారసు చేయడం జరిగింది అని అన్నారు. ఇందులో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రామగుండం దరఖాస్తు కూడా ఉన్నది అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు, శ్రీ రాజ గోపాల్ కోరారు. జిల్లా సమైక్య గ్రూపు సమావేశం లలో లింగ వివక్షత పై అవగాహన కల్పిస్తామని జిల్లా సమైక్య సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ అన్నారు.ఈ సమావేశంలో డా.రవీందర్, పిల్లల వైద్య నిపుణులు,పి.రాకేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, స్నేహ శ్రీపతి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, జగన్ డి. పి.ఆర్.ఓ., ఎస్.వెంకటేశ్వర్లు , జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గోన్నారు.

## 'చైతన్యం'లో ప్రజలు భాగస్వాములు కావాలి: డీఎస్పీ రవీందర్‌రెడ్డి







చర్చ, మణుగూరు:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో ప్రజలు సైతం భాగస్వాములుకావాలని డీఎస్పీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మణుగూరు సబ్ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక సురక్ష బస్టాండ్, ఆర్టీసీ బస్సులు, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల వేలిముద్రలు స్కానర్ ద్వారా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటి బారిన పడకుండా గంజాయి, మత్తు పదార్థాలు అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాధ్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఏదూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విప్లవ పోరాట యోధుడు కొమరం భీమ్

చర్చ, మణుగూరు:ఆదివాసుల స్వయం ప్రతిపత్తే ధ్యేయంగా ఎగిసిన ఉద్యమబావుట, దేశానికి స్వాతంత్రం రాకముందే 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరు తలపెట్టిన పోరాట యోధుడు కోమరం భీం అని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కొమరం భీమ్ జయంతి సందర్భంగా బుధవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక, విప్లవ వీరుడు కొమురం భీమ్ అని కొనియాడారు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని గుర్తుచేశారు. అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాలుగా నిజాం అరాచక ప్రభుత్వాన్ని, అధికారాలను ఎదిరించినట్లు చెప్పారు. నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించిన యోధుడిని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ తనిఖీ








**చర్చ:- కరీంనగర్. గోదావరి ఖని :** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన బ్యాంక్, అశోక్ థియేటర్ పక్కన బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న బ్యాంక్ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ రమేష్ కూడా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గారు మాట్లాడుతూ... సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ గారు సూచించారు.


# పేదవారి సొంతింటి కల నిజం చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు











**చర్చ, మణుగూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం అని, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతుందని, ఇళ్లు కట్టుకోవాలనే ఆడబిడ్డల చిరకాల కోరికని ఇందిరమ్మ ఇళ్ల రూపంలో ప్రభుత్వం నెరవేరుస్తుందని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో 126 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని, పేదవానికి ఎటువంటి లబ్ది చేకూరలేదని విమర్శించారు. నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అదనంగా మరో 1000 ఇళ్లు కేటాయించాలని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరగా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు ఇల్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని, మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా అందుతుందని, ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, నాలుగు దఫాలుగా లబ్ధిదారుల ఖాతాలో రూ.5 లక్షలు జమ అవుతాయని చెప్పారు. రైతుబంధు, రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, క్వింటా సన్నబియ్యానికి 500 రూపాయల బోనస్, పండించిన పంటకు మద్దతు ధర, ఉచిత కరెంటు, ఇలా మరెన్నో పథకాలను రైతుల కోసం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని తెలుసుకొని సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సిబ్బందిని భర్తీ చేయడంతోపాటు రెండు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను నియోజకవర్గంలో ఏర్పాటు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోలు శ్రీనివాస రావు, వెంకటేశ్వరరావు, డీటీ రామారావు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, అనుబంధ సంఘాల నాయకులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ కమీషన్ ఆర్డర్ లను దిక్కరించిన "పంచాయతీ అధికారులు"

- డిపివో... ఎంపిడివో కార్యాలయాలకు నోటీసులు
- ఈనెల 24 న కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు
- హై కోర్టు ను కూడా ఆశ్రయిస్తాం :
- టి.జె.ఎస్. జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి




TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
D.No.5-4-399, Samachara Hakku Bhavan (Old ACB Building), Mojam-Jahi-Market, Hyderabad – 500 001 - Phone: 040-24740667 (Off)

NOTICE

PS to SIC-PVSR

To
Complainant : Sri Chukka Ganga Reddy, S/o. Mallaiah, H No. 9-14/8/3, Buggaram Vill & Mandal, Jagtial District-505454.

Respondent : The Public Information Officer ( RTI Act,2005) O/o. the Mandal Parishad Development Officer, Buggaram Mandal, Jagtial District-505454.

Note: In case the 6(1) application was transferred to some other PIO u/s 6(3) of RTI Act, a copy of this notice should be transmitted by the PIO mentioned above, to the deemed PIO to also attend the hearing in the Commission on the said date and time.

**చర్చ :- కరీంనగర్. జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ జారీ చేసిన ఆర్డర్లను ( తీర్పులను ) జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యాలయ అధికారులు, బుగ్గారం ఎంపిడివో కార్యాలయ అధికారులు దిక్కరించారు. ఈనెల 24 న ఉదయం 10- 00 గంటలకు హైదరాబాద్ లో గల ఆర్టీఐ కమీషన్ కోర్టులో హాజరు కావాలని జగిత్యాల డిపివో, బుగ్గారం ఎంపిడివో కార్యాలయాలకు నోటీసులు జారీ అయ్యాయి. ప్రముఖ ఉద్యమ కారుడు, ఆర్టీఐ సీనియర్ ఆక్టివిస్ట్, తెలంగాణ జన సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి బుధవారం విలేఖరులతో కలిసి మాట్లాడారు. ఆయన కథనం ప్రకారం తనకు కావలసిన సమాచారం కోసం 2020 లో జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో, బుగ్గారం మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు సమర్పించారు. సంబంధిత అధికారులు చట్టాలను ఉల్లంఘించి, వాటిని బేఖాతర్ చేస్తూ, అవినీతి – అక్రమాలకు పాల్పడి, దోపిడీ దారులతో కుమ్మక్కై సమాచారం ఇవ్వలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ (కోర్టులో ) చుక్క గంగారెడ్డి అప్పీలు చేస్తూ మూడు వేర్వేరు పిర్యాదు చేశారు. అట్టి అప్పీళ్లతో కమీషన్ నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. అప్పటి సమాచార కమీషన్ 2022 మార్చ్ 5న జడ్జిమెంట్ లు కూడా జారీ చేస్తూ వారంలోగా చుక్క గంగారెడ్డి కోరిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అట్టి జడ్జిమెంట్ లను కూడా పంచాయతీ అధికారులు ధిక్కరించారు. కోరిన సమాచారం ఇవ్వకపోవడంతో మళ్ళీ తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కు చుక్క గంగారెడ్డి పిర్యాదులు చేశారు. ఇట్టి తీర్పు ధిక్కరణ పిర్యాదులతో సమాచార కమీషన్ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారులకు, బుగ్గారం ఎంపిడివో కార్యాలయానికి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికైనా అధికారులు ఎప్పటికప్పుడు వెంటనే సమాచార హక్కు చట్టం కార్యకర్తలు కోరిన సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. లేకుంటే తదుపరి పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యులు అవుతారని ఆయన హెచ్చరించారు. గత ఐదున్నర ఏండ్లుగా కోరిన సమాచారం ఇవ్వకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, చట్టాలను ఉల్లంఘించిన, కమీషన్ తీర్పులను కూడా దిక్కరించిన అధికారులపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టులో కూడా కేసులు వేస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, సామాజిక బాధ్యతగా రోడ్డుకు అడ్డంగా పడిపోయిన ట్రాఫిక్ బ్యారీ కెడ్ ను సక్రమంగా పెట్టిన యువకులను అభినందించిన డీఎస్పీ శివరాం రెడ్డి నల్లగొండ



**పత్రికా ప్రకటన తేది 22-10-2025 :** నిన్న రాత్రి నల్లగొండ హైదరాబాద్ రోడ్ లో ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన బారికేడ్స్ ఎస్పీ ఆఫీసు వద్ద గాలికి అడ్డంగా పడి ఉన్న ట్రాఫిక్ బ్యారి గేడ్ గమనించి అటుగా వెళ్తున్న యువకులు కంభంపాటి రాకేష్, చంద్రగిరి క్రాంతి కుమార్ ,భాషపాక శ్రవణ్ గార్లు ఇతర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త గా, సామాజిక బాధ్యతగా తెలుసుకొని వాటిని యధాస్థానం లో పెట్టటం జరిగింది. ట్రాఫిక్ పోలీసుకి వారు రాత్రి సమయం లో సహాయం చేసినట్లుగా ఇది గమనించిన నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు ఈ రోజు అభినందించారు. అలాగే వారి ఆదేశాల మేరకు ఈ రోజు డీఎస్పీ శివరాం రెడ్డి గారు తన కార్యాలయంలో యువకులను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా పడిపోయిన బారికేడ్స్ పట్టణానికి చెందిన యువకులు గమనించి వాహనదారులు, ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా సామాజిక బాధ్యతగా పడిపోయిన వాటిని సక్రమంగా ఉంచి ప్రమాదాలు నివారించడం కూడా ఒక సామాజిక బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజల కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పోలీస్ వారికి సహకరించాలని పేర్కొన్నారు. అలాగే పట్టణంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ జంక్షన్ల వద్ద వాహనదారులు మధ్యలోనే యూ టర్న్ తీసుకోకుండా కేటాయించిన మార్గం గుండా ఒక సక్రమైన పద్ధతిలో వెళ్ళాలనీ తెలిపారు. ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద యూటర్న్ తీసుకోనే క్రమంలో షార్ట్ టర్న్ లో వాహనాలను మలపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన విధంగా జంక్షన్ లో యూటర్న్ తీసుకొనీ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవాలని పట్టణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య,నార్కట్పల్లి సీఐ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు



**చర్చ, అశ్వారావుపేట:** ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు బుధవారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమరం భీమ్ చిత్రపటానికి ఆదివాసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసి హక్కుల కోసం కోసం యువత పోరాడేందుకు ముందుకు రావాలని కోరారు. గత 50 ఏళ్లుగా లంబాడీలు, బంజ్ధా, సుగాలీ జాతుల ప్రజలు దొడ్డిదారిలో ఎస్టి జాబితాలోకి చేరి నిజమైన ఆదివాసీలకు దక్కాల్సిన ఎస్టి ఫలాలు అన్యాయంగా అనుభవిస్తున్నారని విమర్శించారు. చట్ట బద్దతలేని లంబాడీలను ఎస్టి జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతల రహదారికి మరమ్మతులు చేయాలి: బీఆర్ఎస్



**చర్చ, మణుగూరు:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజా శ్రేయస్సు పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. 'డిజిటల్ క్యాంపెయినింగ్' లో భాగంగా పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ ఆధ్వర్యంలో గుంతల మయమైన మణుగూరు ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సెల్ఫీ తీశాయి. గుంతలు పడిన రోడ్డుపై ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నా, అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా అధికార పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాతారమణ, వావిలాల నరసన్న, లేళ్ల శ్రీనివాస్, చందర్, అశ్వకూ, మండల యూత్ అధ్యక్షులు భోశెట్టి రవిప్రసాద్, యువజన నాయకులు జక్కం రంజిత్, ఆవుల శ్రీను, నాగారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భవ్యశ్రీ లక్ష్మికి ఘన సన్మానం



**చర్చ, అశ్వారావుపేట:** రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో సత్తా చాటి నేషనల్‌కి సెలెక్ట్ అయిన కేశిబోయిన వీరాంజనేయులు, రమాదేవి దంపతుల కుమార్తె భవ్యశ్రీ లక్ష్మీ ని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ భవ్యశ్రీ ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని తల్లిదండ్రులకు, అశ్వారావుపేటకు ఇంకా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్, రీజనల్ చైర్మన్ బోగవల్లి రాంబాబు, కోశాధికారి కుమార్ రాజా, మాజీ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజు, శీమకుర్తి సుబ్బారావు, బొమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కోర్టు మరో సంచలన తీర్పు

**నల్గొండ :** మైనర్ బాలికను మభ్యపెట్టి బలవంతంగా పెళ్లి చేసుకున్న నిందితుడికి 32 ఏళ్ల జైలు శిక్ష, రూ75 వేల జరిమానా.బాధితురాలికి రూ 10 లక్షల పరిహారం ఇవ్వాలని పోక్సో కోర్టు తీర్పు.పానగల్లు కు చెందిన నిందితుడు గురిజాల చందు పై 2022లో నల్గొండ టూటౌన్ పీఎస్ లో పోక్సో కేసు నమోదు.పూర్తి సాక్ష్యాధారాలు,సైంటిఫిక్ ఎవిడెన్స్ పరిశీలించిన అనంతరం తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి..

## 15వ పోలీస్ బెటాలియన్‌లో రక్తదానం








**చర్చ, సత్తుపల్లి:** మండల పరిధిలోని బి.గంగారం గ్రామంలో బుధవారం 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అధికారులు, సిబ్బంది అధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. బెటాలియన్ సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన 15వ బెటాలియన్ కమాండెంట్ యన్. పెదబాబు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, రక్తదానం చేయటం వలన ఎందరివో ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు. రక్తదానం చేయటం వలన ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. సమాజంలోని ఎందరో అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి, డబ్బులు పెట్టి రక్తం కొనలేని పేద రోగులకు సహాయం చేసినవారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ.అంజయ్య, డాక్టర్ అవినాష్, డాక్టర్ ఆకాష్, బెటాలియన్ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## విమానాశ్రయ స్థల సేకరణ ప్రక్రియ పూర్తిచేయండి

- ఇండస్ట్రియల్ పార్కు, స్టేడియంకు స్థలం కేటాయించాలి
- వేర్ హౌస్ గోడౌన్లు, ఆటో నగర్ నిర్మాణాలకు సహరించాలి
- కలెక్టరుతో భేటీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి స్థలసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టరును కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తో మంగళవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో కూనంనేని భేటీ అయ్యారు. నియోజకవర్గానికి, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు, క్రీడా స్టేడియం నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు లభించాయని, స్థలం సమస్య తలెత్తకుండా చొరవతీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు కూనంనేని తెలిపారు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి కేటాయించాలని, అదేవిధంగా వేర్ హౌస్ కార్పొరేషన్ గోడౌన్ల నిర్మాణంకోసం 10 ఎకరాల స్థలం మంజూరు చేయాలని, ఆటో నగర్ కోసం అందుబాటులో ఉన్న ఖాళీస్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలని, స్థల కేటయింపునకు సంబంధించి జిల్లా కలెక్టరుకు లేఖలు అందించడం జరిగిందని, ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు లేఖలు అందించి ఒత్తిడి తెస్తున్నట్లు కూనంనేని తెలిపారు. విమానాశ్రయం, ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్క్, స్పోర్ట్స్ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం, వేర్ హౌస్ గోడౌన్ల నూతన భవనాలతో కొత్తగూడెం నియోజకవర్గం, అదేవిధంగా ఈ జిల్లా మహానగరాల సరసకు చేరుకుంటుందని కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రవాణా శాఖ చెక్ పోస్టుల మూసివేతకు ఆదేశాలు




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:రాష్ట్రంలోని అన్ని రవాణా శాఖ చెక్ పోస్టులను తక్షణమే మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. చెక్ పోస్టుల వద్ద ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్ తొలగించడంతోపాటు సిబ్బందిని ఇతర శాఖలకు తిరిగి నియమించాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నీచర్‌ను సంబంధిత జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలకు తరలించాలని ప్రభుత్వం పేర్కొంది.

## హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కూనంనేని



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:పాతకొత్తగూడెం దళితవాడ కుటుంబాల సొంతింటి కలను నిజం చేశారు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. వర్షాకాలంలో శిథిలమైన ఇళ్లలో అవస్థలు పడిన కుటుంబాల సమస్యను గుర్తించి, వారికి పక్కా గృహాలు మంజూరు చేయించారు.

బుధవారం 26 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు గృహవసతి కల్పించడం నా బాధ్యత. దళితుల గృహసమస్యకు పరిష్కారం చూపడం సంతోషాన్ని ఇస్తోంది," అన్నారు.నిర్మాణాలు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కమిషనర్ సుజాత, నాయకులు జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మూతబడ్డ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు








చర్చ, అశ్వారావుపేట: బ ˏ ˊ ( ద ¯ ( ది కొత్తగూడెంజిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టుల వద్ద కొద్ది రోజుల క్రితం జరిగిన ఏసీబీ దాడుల నేపథ్యంలో అన్ని చెక్ పోస్టులను మూసివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బోర్డర్ చెక్ పోస్టుల వద్ద అనధికార సిబ్బందితో అక్రమ వసూళ్లు చేస్తున్నారనే సమాచారంతో ఏసీబీ అధికారులు దాడులు చేసి అక్రమంగా వసూళ్లు చేసిన నగదును పట్టుకోవడం సంచలం సృష్టించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంతర్ రాఈష్ట్ర చెక్ పోస్టులను మూసివేయ్యాలని అధికారులకు అదేశాలు అందడంతో తెలంగాణ%-%ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్‌ను అధికారులు మూసివేశారు. బుధవారం సాయంత్రం 5 గంటల కల్లా చెక్పోస్టు మూసివెయ్యాలని ప్రభుత్వం ఆదేశించడంతో కార్యాలయంలోని స్టేషనరీ సామాగ్రి, ఫర్నిచర్, రికార్డులు, నగదు రికార్డులను భద్రపరచి జిల్లా కార్యాలయానికి తరలించారు. రహదారిపై ఏర్పాటు చేసిన బారికెడ్లను తొలగించి చెక్‌పోస్ట్ మూసి వేయబడిందనే పోస్టర్‌ను రావణా శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.ం

## అమృత్ పథకంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే కూనంనేని



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : పట్టణ త్రాగునీటి సమస్యకు అమృత్ 2.0 పథకం ద్వారా శాశ్వత పరిష్కారం లభించబోతోందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి రామవరం, నాగయ్యగడ్డ, రేగళ్ల, రైటర్ బస్తి ప్రాంతాల్లో పైపు లైన్‌లు, భారీ నీటినిల్వ ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు.రూ.124 కోట్లతో 160 కిలోమీటర్ల పైపులైన్‌లు, మోటార్లు, ట్యాంకుల నిర్మాణం తుదిదశకు చేరిందని తెలిపారు. పైపు లైన్ పనుల కారణంగా దెబ్బతిన్న రహదారుల పుననిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. ప్రజల సమస్యలకు తాత్కాలికం కాకుండా శాశ్వత పరిష్కారాలే లక్ష్యమని అన్నారు. అనంతరం పాత రామచంద్ర కళాశాల సమీపంలో అంబేద్కర్ భవన్‌కు శంకుస్థాపన చేశారు.

## ఇది చిన్న పిల్లల ఆడుకునే పార్క్‌నా పట్టించుకునే వారు కరువయ్యారు





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:రామవరం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావును స్థానికులు కలిసి పార్కు దురస్థితిని వివరించారు. "ఇది చిన్నపిల్లలు ఆడుకునే పార్క్ కాదన్నట్లు ఉంది సార్, మీరు ఒకసారి చూడండి" అని వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే వస్తున్నారని తెలుసుకుని పార్కులోని పిచ్చి మొక్కలను తొలగించినప్పటికీ, స్థలమంతా మద్యం సేవించే వారి అడ్డాగా మారిందని, పిల్లలు ఆడుకోవడానికీ, స్థానికులు వాకింగ్ చేయడానికీ తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని ప్రజలు వెల్లడించారు.దీన్ని గమనించిన ఎమ్మెల్యే సాంబశివరావు, స్థానిక పోలీస్ సిఐకి ప్రతిరోజూ పార్కు పరిసరాల్లో గస్తీ నిర్వహించాలని సూచించారు. అలాగే పార్కును అభివృద్ధి పరచడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ప్రజలు, మీడియా సహకారంతోనే ఇది సాధ్యం
- గంజాయి సేవించే ప్రాంతాల సమాచారం ఇవ్వండి
- కార్డెన్ సెర్చ్‌లో కొత్తగూడెం డీఎస్పీ రహమాన్












చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రజలు, మీడియా సహకరించాలని, అదే విధంగా గంజాయి వినియోగించే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కొత్తగూడెం డీఎస్పీ రహమాన్ కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తర్వులు మేరకు చైతన్యం డ్రగ్స్ యుద్ధం కార్యక్రమంలో భాగంగా బుధవారం తెల్లవారుజామున కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంతి నగర్, మేషన్ కాలనీ ప్రాంతంలో డీఎస్పీ రెహమాన్, సబ్ డివిజనల్ పోలీస్ బలగాలతో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. మేషన్ కాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రహీమాన్ మాట్లాడుతూ కార్మెన్ సర్చ్‌లో మొత్తం 37 బైకులు, 2 ఆటోలు, 1 కారు, 750 మిల్లీలీటర్ల 20 కింగ్‌ఫిషర్ బీర్ బాటిళు ,, 223 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నలుగురిని అరెస్ట్ చేసి, నాలుగు కేసులు నమోదు చేశామని, అదనంగా 30 ఈ%-%చలాన్లు బుక్ చేసినట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వుల మేరకు తెలంగాణ ప్రాంతం గంజాయి రహితం ప్రాంతంగా కావాలని పల్లెల్లో గాని, పట్టణంలో గాని, నగరాలలో గాని విధులలోకానీ గంజాయి కన్పించకుండా కూకటి వేళ్లతో నిర్మూలించాల్సిన లక్ష్యంతో ఉన్నామన్నారు. ప్రశాంతి నగర్‌లో కూలి పనులను చేసుకొని బతికే వాళ్ళు ఉన్నారని, రెక్కాడితే గానీ డొక్కాడని వారికి గంజాయి అలవాటయితే పరిస్థితి ఏంటని తమని తాము ప్రశ్నించుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో కొంతమంది ఒరిస్సా నుంచి వచ్చి ఉంటున్నారని, ఇల్లు అద్దెకి ఇచ్చేముందు వారు ఎందుకు వస్తున్నారు, దేని కోసం వస్తున్నారు వాకబు చేయాలని, అద్దెకు వచ్చిన వారి ఆధార్ కార్డు తీసుకోవాలని సూచించారు.

### మేషన్ కాలనీలో మహిళలు తిరిగే పరిస్థితులు లేవు: సిఐ డి.ప్రతాప్

మేషన్ కాలనీలో చీకటి పడిందంటే ఒక ఆడమనిషి తిరిగే పరిస్థితులు లేవని, తాగుబోతులు, గంజాయి సేవించిన వాళ్లు తిరుగుతూ మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీఐ డి.ప్రతాప్ అన్నార. ఈ ప్రాంతంపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని సరి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, గంజాయి మహమ్మారి సమాజాన్ని అతలాకుతలం చేస్తుందని, గంజాయి సేవించిన వారు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారన్నారు. మత్తులో దారి వెంబటి వెళ్లే వారిపై అఘాయిత్యాలకు పాల్పడే అవకాశాలున్నాయని చెప్పారు. ఇక్కడ విపరీతంగా బెల్ట్ షాప్‌లు ఉండడం వల్ల యువత చిన్న వయసులోనే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. 10వ తరగతి తర్వాత ఐటిఐ చేసి అప్రెంటీసీలు, ఉద్యోగాలు సాధించాలని, కేసుల్లో ఉంటే మీకు ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వన్ టౌన్, టూ టౌన్, చుంచుపల్లి సీఐలు, లక్ష్మీదేవిపల్లి, సుజాత్‌నగర్, చంద్రుగొండ, అన్నపూరెడ్డిపల్లి ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను వెంటనే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి


- గిరిజనులపై దాడులు, అక్రమ కేసులు నిలుపుదల చేయాలి
- నియోజకవర్గస్థాయి ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశ నిర్ణయాలు






చర్చ, అశ్వారావుపేట: ఏజెన్సీ ప్రాంతంలో లంబాడీలకు హక్కులు కల్పించరాదని, వెంటనే వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అశ్వారావుపేట మండలంలోని స్థానిక గిరిజన భవనంలో సోయం గంగులు ప్రాంగణంలోని నియోజకవర్గ స్థాయి ఆదివాసి విద్యార్థి, ఉద్యోగ, మహిళ, జనరల్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకె రవి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరగ్గా, ఈ సమావేశంలోని అన్ని మండలాలకు సంబంధించిన జనరల్ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అనేక రకాలైనటువంటి సమస్యలపై, తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొనటానికి కార్యచరణపై చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉద్యమ కార్యచరణ త్వరలో గ్రామస్థాయి నుంచి ప్రారంభిస్తామని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, వెంటనే సుప్రీంకోర్టు నోటీసులకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదివాసీల మీద దాడులు జరుగుతున్నాయని, వాటిని వెంటనే నిలుపుదల చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉన్నప్పటికీ ఆదివాసీలకు హక్కులు దక్కడం లేదన్నారు. ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో భూముల విషయంలో గిరిజనులకు గిరిజనేతరులకు సంబంధించినటువంటి భూముల విషయాలలో పోలీసులు ఒక వర్గం వారికి మాత్రమే సహకరిస్తూ ఎటువంటి చట్టం లేకున్నా అమాయక ఆదివాసీల మీద తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, ఎవరో నాయకులు చెబితే వారి మాటలు విని, దాని ప్రకారంగా నడవడం సబబు కాదని హితవుపలికారు. ప్రత్యక్ష ఉద్యమంలో ఖచ్చితంగా చట్ట విరుద్ధంగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని, ఏ ఒక్క రాజకీయ నాయకుడిని కానీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రాంత సమస్యల మీద సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని దీని మీద సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన ముఖ్య నాయకులు హాజరై తదుపరి ప్రత్యక్ష కార్యచరణకు తేదీలు ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కురసం రామారావు, మహిళ నాయకులురాలు సరోజిని వెంకటరమణ, ఆదివాసి ఆదిమ తెగల సంఘం నాయకులు సోయం కన్న రాజు, ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం నాయకులు తాళ్ల దుర్గయ్య, ఆదివాసి అంగన్వాడి యూనియన్ సంఘం నుండి వగ్గల సరోజిని, వెంకటరమణ, లక్ష్మీ, తుడుందెబ్బ సంఘం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు దార బోయిన రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీనివాస్, ఆదివాసిసేన వగ్గల వెంకటేష్, సొందేం సుమన్ బాబు, కురుసం బాబూరావు, శెట్టిపల్లి శ్రీను, సోడే శ్రీను, కొడిమే కన్నారావు, తోలెం శ్రీను, ఆదివాసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సంఘం కోర్స లక్ష్మీ, సునీత, ఆదివాసి మహిళ సేన నుండి బేతి నాగలక్ష్మి, కోర్స సునీత, వీరమ్మ, ఆదివాసి ఆయా యూనియన్ నుండి శ్రీదేవి, లక్ష్మి , ఆదివాసి నిరుద్యోగ సంఘం నుండి సోయం మోహన్ భాస్కర్, తెలంగాణ ఆదివాసి ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసం వెంకటేశ్వర్లు, కారం బొజ్జి, జాక్ నాయకులు నరసింహారావు పోడియం ప్రసాద్, చిరుమప్ప కొండ్రు రాములు, రామకృష్ణ, కారం శివ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలుడి అదృశ్యం



చర్చ, సత్తుపల్లి:పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ 11వ నెంబర్ రోడ్ కు చెందిన 8వ తరగతి విద్యార్థి గువ్వల రమణ (15) గత నాలుగు రోజులుగా కనబడడం లేదని అమ్మమ్మ గువ్వల సావిత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే రమణ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో అమ్మమ్మ సావిత్రి వద్దనే ఉంటూ చదువుకుంటున్నాడు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే విషయంలో కొంత గందరగోళం నెలకొందని, కొందరు బెదిరించడంతో రమణ భయభ్రాంతులకు గురై గత నాలుగు రోజుల నుండి కనిపించకుండా పోయాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో గువ్వల సావిత్రి పేర్కొన్నారు.

## గుంతలమయమైన రోడ్డుపై సెల్ఫీలతో మెచ్చా నిరసన





చర్చ, అశ్వారావుపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎహ్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం గుంతలతో సెల్ఫీ దిగి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక, మట్టి దందాలపై పెట్టిన శ్రద్ధ రోడ్లపై పెట్టాలని, అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి లేదని, ప్రమాదాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని, ప్రాణాలు పోయేదాకా చూస్తూ ఉంటారా అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేసిన రోడ్లు తప్ప కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమి లేదని విమర్శించారు. వెంటనే అంకంపాలెం అడవి నుంచి ములకలపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే రోడ్డుపై ధర్నాకు సిద్ధం అవుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెచ్చా హెచ్చరించారు.

## మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు భాగస్వాములు కావాలి: ఎస్ఐ అఖిల



చర్చ, అశ్వారావుపేట: అసాంఘిక కార్యకలపాల వైపు యువత మొగ్గు చూపకుండా భవిష్యత్తును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని, తప్పటడుగు వెయ్యకుండా కుటుంబసభ్యుల గురించి ఒకసారి ఆలోచించాలని ఎస్సై అఖిల అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజులపాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని వికెడివిఎస్ రాజు డిగ్రీ కళాశాలలో ఎస్ఐ అఖిల, సిబ్బంది మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాలు, వాటి వల్ల కలిగే అనర్థాలు, యువతపై ప్రభావం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా పనిచేయాలి


**వ్యవసాయాధికారులకు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి సూచన**



చర్చ: అశ్వారావుపేట : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చెయ్యాలని వ్యవసాయాధికారులకు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు సూచించారు. బుధవారం నియోజకవర్గంలోని అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల రైతు వేదికలలో ఆత్మకమిటీ ఛైర్మన్ పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులతో వివిధ అభివృద్ధి అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నూతనంగా చైర్మెన్‌గా ఎన్నికైన వీరభద్రరావును అధికారులు, స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ములకపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాంద్ర ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ కారం సుధీర్, ములకలపల్లి ఆత్మ కమిటీ డైరెక్టర్ కోడిమె వెంకటేష్, సురభి రాజేష్, పాలకుర్తి సుమిత్, జగదీష్, బండారి వెంకటేష్, ఈర్ల సంజయ్, ఉట్లపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఉపాధ్యాకులు కోడూరి శ్రీనువాసు, ఆళ్ల నాగేశ్వరావు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించాలి

- భవిత కేంద్రాలు పిల్లల మానసిక, శారీరక వికాసానికి బలమైన వేదికలు కావాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం కొత్తగూడెం బాబు క్యాంపు ప్రాంతంలోని పీఎం శ్రీ ప్రభుత్వ హై స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , భవిత కేంద్రంలను సందర్శించి పలు అంశాలను సమీక్షించారు. కలెక్టర్ ముందుగా పీఎం శ్రీ హై స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన విధానాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, స్మార్ట్ బోర్డుల వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, వారి అభ్యాసం, లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలను ఉత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యం. ఈ పాఠశాలలు దేశానికి మార్గదర్శకులైన విద్యార్థులను తీర్చిదిద్దాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా బోధన విధానాలు అవలంబించాలి" అన్నారు. అలాగే పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మైక్రో లెర్నింగ్, సైన్స్ ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని సూచించారు. మిడ్‌డే మీల్ నాణ్యత, పోషకాహార మెనూ, పిల్లల ఆరోగ్య రికార్డులను కూడా పరిశీలించారు. తరువాత కలెక్టర్ బాబు క్యాంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , భవిత కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులతో మాట్లాడి, తల్లిదండ్రుల అవగాహన కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలను సమీక్షించారు. భవిత కేంద్రాలు తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు, పిల్లల మానసిక-శారీరక వికాసానికి బలమైన వేదికలుగా నిలవాలి" అని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీరజ, బోధన , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు శనివారం 20 కి.మీ సైకిల్ ర్యాలీ

- పోస్టర్, రూట్ మ్యాప్‌లను ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలంలి





**చర్చ :- కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అక్టోబర్ 25వ తేదీ శనివారం రోజున నిర్వహించబోయే సైకిల్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్ మరియు రూట్ మ్యాప్‌లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., తన కార్యాలయంలో ఆవిష్కరించారు. శనివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమవుతుందని సీపీ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ నుండి మొదలై బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుంటుంది. అనంతరం కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, టోల్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం కోరారు.

# లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి

- జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి
- రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలోని అన్ని రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయడం అత్యవసరం అని, ప్రతి మండలంలో రుణాల స్థితి, ఏ ఊరిలో ఎక్కువ బకాయిలు ఉన్నాయో గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏపీఎంలు, సీసీలతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాన్ పర్మామెన్స్ రుణాలు, లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు, చేపలు, కోజు పిట్టలు, మేకలు, నాటు కోళ్ల పెంపకం, మహిళా సమాఖ్య గ్రూపుల ఏర్పాటు, వెదురు సాగు వంటి ప్రధాన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణాల వసూళ్ల కోసం చివరి అవకాశంగా యూనిట్లను స్థాపించి, సంబంధిత యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని రుణ రికవరీకి ఉపయోగించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా లైవ్‌హుడ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటి కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సమగ్ర వ్యవసాయం ద్వారా రైతులు, స్వయం సహాయక సంఘాలు అధిక ఆర్థిక లాభాలను పొందగలవని ఆయన స్పష్టం చేశారు. రాబోయే 15 రోజులలో మొదటి ఐదు రోజుల్లో జిల్లా స్థాయిలో ఒక మోడల్ యూనిట్‌ను, తరువాతి ఐదు రోజుల్లో ప్రతి ఏపీఎంలు మండలంలో ఒక యూనిట్‌ను, చివరి ఐదు రోజుల్లో ప్రతి సీసీ%గా%లు మోడల్ యూనిట్లను స్థాపించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్టోబర్ చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 100 కొత్తగాను చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు మహిళా సమాఖ్య గ్రూపులను గుర్తించి వారికి రుణ సహాయం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని పత్రాలను బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. మహిళా సమాఖ్య సంఘాల కొత్త గ్రూపుల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితంగా చేపట్టాలని చెప్పారు. కిషోర బాలికల నుండి మహిళల వరకు ప్రతి ఒక్కరు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండేలా చూడాలని, మహిళలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రూపు సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి జిల్లావ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఏపీఎంలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈ.ఎస్.ఐ.సి పథకం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు 22-10-2025 :మణుగూరు :-** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ.ఎస్.ఐ.సి పథకం అమలు చేయబడును. ఈ.ఎస్.ఐ.సి పథకము అమలుకై వివరాలు నమోదు కార్యక్రమం. మణుగూరు సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రామచందర్ తెలియజేశారు కార్పొరేట్ ఆఫీస్ ఆదేశాల ప్రకారం, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ.ఎస్.ఐ.సి పథకాన్ని అమలు చేయడానికి అనుమతి ఇచ్చినట్లు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రామచందర్ తెలిపారు కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ.ఎస్.ఐ.సి పథకమును సింగరేణిలో అమలుపరుస్తున్నామని మరియు ఈ పథకం ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య, మరియు ఇతర ప్రయోజనాలు లభించును. ఈ పథకంలో నమోదు చేసుకొనుటకు అర్హత కాంట్రాక్టర్ వద్ద పదిమందికి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్న వారు మరియు 21,000/- లోపు జీతం పొందుతున్న వారు మరియు నాన్ మైనింగ్ పనిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఈ స్కీములో నమోదు చేసుకొనుటకు అర్హులు. ఈ.ఎస్.ఐ స్కీం లో కాంట్రాక్ట్ మరియు వారి వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల వివరములను నమోదు చేసుకోవలెను. ఇందులో భాగంగా, నమోదు కార్యక్రమం ఈ.ఎస్.ఐ.సి హైదరాబాద్ అధికారుల ఆధ్వర్యంలో 23.10.2025 మరియు 24.10 .2025 తేదీలలో ఉదయం 10:00 గంటలకు జనరల్ మేనేజర్ కార్యాలయం, మణుగూరు ఏరియాలో జరుగుతుంది. నమోదు చేసుకొనుటకు ఈ క్రింద తెలియపరిచిన పత్రాలను కాంట్రాక్టర్స్ తీసుకురావలెను .కాంట్రాక్టర్ సమర్పించవలసిన పత్రాలు 1, కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ ఐడి 2, ఆధార్ కార్డు 3, పాన్ కార్డ్ 4, జీఎస్టీ పే ఐడి 5, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 2(హార్డ్ కాపీలు) 6, పాస్పోర్ట్ సైజ్ ఫోటో (సాఫ్ట్ కాపీ 50 నుండి 100కేబీలు) 8, ఈమెయిల్ ఐడి కాంట్రాక్ట్ ఉద్యోగులు సమర్పించవలసిన పత్రాలు1, ఉద్యోగి ఆధార్ కార్డు 2, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు 3, పాస్పోర్ట్ సైజ్ ఫోటో (సాఫ్ట్ కాపీ 50 నుండి 100 లోపుగా) 4, జీతం వివరాలు/ స్టేట్మెంట్ 5, మొబైల్ నెంబర్ కావున పైన తెలిపిన విషయమును గమనించి నాన్ మైనింగ్ పనిలో అలాటైనా కాంట్రాక్టర్స్ అందరూ ఈ.ఎస్.ఐ స్కీం లో తప్పనిసరిగా వారి దగ్గర పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల వివరాలు 23.10.2025 మరియు 24.10.2025 లో నమోదు చేసుకోవాలి. అన్ని ప్రిన్సిపల్ ఎంప్లాయర్, ఏజెంట్లు, విభాగాధిపతులు మరియు తమ పరిధిలోని కాంట్రాక్టర్లను ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అవసరమైన పత్రాలతో హాజరు కావాలని సూచించబడ నది.అధికార ప్రతినిధి అండ్ డీజీఎం పర్సనల్

# ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ లక్షణాలు ఏంటో తెలుసా



ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు వైరస్, బ్యాక్టీరియా లేదా శిలీంధ్రాల వల్ల సంభవించవచ్చు. ఇవి శ్వాసనాళాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ, శరీరానికి సంబంధించిన ఆటో ఇమ్యూన్ వ్యాధులు, కొన్ని రకాల మందుల వాడకం, గాలి కాలుష్యం వంటివి కూడా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. ఇంకా, ధూమపానం, కలుషిత వాతావరణం, దీర్ఘకాలిక దగ్గు లేదా గొంతు సమస్య కూడా ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహం, గుండె జబ్బులు లేదా ఉబ్బసం వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో బాధపడుతున్న వారికి కూడా ఇన్ఫెక్షన్ మరింత తీవ్రంగా ఉంటుంది. సరైన ఆహారం లేకపోవడం కూడా ప్రమాదాన్ని పెంచుతుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ప్రారంభ లక్షణాలలో తరచుగా నిరంతర దగ్గు, కఫం, తేలికపాటి జ్వరం, అలసట, శ్వాస ఆడకపోవడం ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ఛాతీ నొప్పి, అధిక జ్వరం, ఎముక లేదా కండరాల నొప్పి, తుమ్ములు లేదా గొంతులో మంట కూడా సంభవించవచ్చు. తీవ్రమైన ఇన్ఫెక్షన్లలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వేగంగా శ్వాస తీసుకోవడం, ముఖం నీలిరంగు లేదా పాలిపోవడం, నిరంతర అధిక జ్వరం ఉంటాయి. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య చికిత్స తీసుకోవాలి. ఎందుకంటే ఇన్ఫెక్షన్ తీవ్రమైతే ప్రాణాంతకం కావచ్చు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి: ఎమ్మెల్యే జారే





**చర్చ, అశ్వారావుపేట:** తెలంగాణ సెక్రటేరియట్ నందు రాష్ట్ర గిరిజన ముస్లిం మైనారిటీ వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇటీవల రూ.13 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులు, బీటీ రోడ్లు, అవసరమైన చోట్ల వంతెనల నిర్మాణాలకు దరఖాస్తు అందించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత




**చర్చ, సత్తుపల్లి:** అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ టిప్పర్లను సీ చేసి వియ్యం మందిర్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఏపీ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి మూడు టిప్పర్లను రవాణా శాఖ అధికారులు పట్టుకొని వియ్యం బంజర పోలీసులకు అప్పగించారు. పెనుబల్లి మండలం గణేష్ పాడు వద్ద ఏపీ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుండగా ఆర్టీవో అధికారుల తనిఖీల్లో ఇసుక టిప్పర్లను స్వాధీనం చేసుకొని టిప్పర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వియ్యం బంజర ఎస్సై కే.వెంకటేష్ తెలిపారు.ఏ

# సత్తుపల్లి అభివృద్ధి కొరకు హైదరాబాద్ లో పలువురు ఓ.ఎస్.డిలను కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి


**చర్చ, సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మరియు వాకిటి శ్రీహరి ఇరువురు మంత్రుల ఓఎస్డి అధికారులను కలిసి సత్తుపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాల కోసం వారికి వినతి పత్రాలు అందించారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి అర్బన్ పార్క్, నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో అన్ని మండలాల ప్రధాన కేంద్రాల్లో నూతన జిమ్ " సెంటర్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. యస్సీ, యస్టీ నూతన కమ్యూనిటీ హాల్ లు సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో నూతన ఖబరస్తాన్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. ఇంకా సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో చర్చించారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

# పసిడి ధరల్లో భారీ తగ్గుదల.. నిన్నటితో పోలిస్తే ఏకంగా



బంగారం ధరల్లో నేడు రికార్డు స్థాయిలో తగ్గుదల నమోదైంది. ఇటీవల వరకు చుక్కలను అంటిన ధరలు నేడు హైదరాబాద్ సహా దేశంలోని పలు నగరాల్లో నేలకు దిగొచ్చాయి. బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.1,25,500కు చేరుకున్నాయి. కిలో వెండి ధర రూ.1.6 లక్షలకు చేరుకుంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,250గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం ధర రూ.1,14,840గా ఉంది. కిలో వెండి ధర రూ.1,58,000లకు దిగొచ్చింది. నిన్న ఇదే సమయానికి నగరంలో 24 క్యారెట్ పసిడి ధరలు సుమారు రూ.1,32,000గా ఉన్న విషయం తెలిసిందే. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధరల్లో భారీ తగ్గుదల కనిపించింది. గత 12 ఏళ్లల్లో తొలిసారిగా నేటి ఇంట్రాడేలో ఏకంగా 6.3 శాతం మేర ఔన్స్ బంగారం ధర పడిపోయింది. ప్రస్తుతం 4 వేల డాలర్ల వద్ద తచ్చాడుతోంది. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరల్లో భారీగా పెరుగుదల కనిపించింది. ఈ నేపథ్యంలో ధరలు తాజాగా టెక్నికల్ కరెక్షన్‌కు లోనైనట్టు చెబుతున్నారు. దీనితో పాటు మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, చక్కబడుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, బలపడుతున్న డాలర్, అమెరికా, చైనా మధ్య వాణిజ్య చర్చలు మళ్లీ మొదలవుతాయన్న అంచనాలు బంగారం, వెండికి డిమాండ్ తగ్గించాయన్న అంచనాలు ఉన్నాయి.

# అమెజాన్‌కు షాక్.. ముగ్గురు డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్..



ఒక ఫోన్‌కు బదులు మరో ఫోన్ డెలివరీ చేసిన కేసులో ముగ్గురు అమెజాన్ డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. బెంగళూరులోని ఇద్దరు, పాట్నాలోని ఒక డైరెక్టర్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. కర్నూలు జిల్లా కన్స్యూమర్ ఫోరం ఈ మేరకు తీర్పు నిచ్చింది. ఇంతకీ సంగతేంటంటే.. కొన్నిరోజుల క్రితం వీరేష్ అనే కస్టమర్ అమెజాన్‌లో రూ.80 వేలు చెల్లించి ఐఫోన్ 15 ప్లస్ ఆర్డర్ చేశాడు. డెలివరీ సమయంలో అతడికి ఊహించని షాక్ తగిలింది. ఐఫోన్ 15 ప్లస్‌కు బదులు ఐక్యూ ఫోన్ డెలివరీ అయింది. దీంతో అమెజాన్ కస్టమర్ కేర్‌కు బాధితుడు వీరేష్ ఫోన్ చేసి విషయం చెప్పాడు. వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పలు మార్లు ఫోన్ చేసి చెప్పినా వాళ్లు పట్టించుకోలేదు. వీరేష్ తన వద్ద ఉన్న ఆధారాలతో కన్స్యూమర్ ఫోరమ్‌ను ఆశ్రయించాడు. ఈ కేసుపై కొన్ని రోజుల క్రితం కన్స్యూమర్ ఫోరమ్ విచారణ జరిపింది. వెంటనే ఐఫోన్ డెలివరీ ఇవ్వాలని, లేని పక్షంలో రూ.80వేలు రీఫండ్‌తోపాటు రూ.25వేలు జరిమానా చెల్లించాలని తీర్పునిచ్చింది. దీనిపైనా అమెజాన్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. దీంతో ఆగ్రహించిన కన్స్యూమర్ ఫోరమ్ ముగ్గురు అమెజాన్ డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ తీర్పు నిచ్చింది. తదుపరి విచారణను నవంబర్ 21కి వాయిదా వేసింది. అమెజాన్ డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కావటం చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో సైతం రచ్చ జరుగుతోంది.

# రూ.30,000 జీతంతో ఉద్యోగాలు పెర్మనెంట్ చేస్తాం తేజస్వి హామీ



**పాట్నా:** బిహార్‌లో విపక్ష 'మహాఘట్‌బంధన్' అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని 'జీవికా సీఎం దీదీలు' అందరికీ రూ.30,000 జీతంతో పెర్మనెంట్ ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కీలక హామీ ఇచ్చారు. జీవికా సీఎం (కమ్యూనిటీ మొబిలైజర్స్)లకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పిస్తామని, రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులందరినీ పర్మెనెంట్ ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తీసుకుంటామని వాగ్దానం చేశారు.'ఈ ప్రభుత్వంలో జీవికా దీదీలకు అన్యాయం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. మేము వారి నెలసరి వేతనాన్ని రూ.30,000కు పెంచాలని నిర్ణయించాం. ఇది ఆషామాషీ ప్రకటన కాదు. ఇది జీవికా దీదీల చిరకాల డిమాండ్' అని తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.తేజస్వి కీలక హామీలు-జీవికా దీదీ గ్రూపుల్లోని మహిళలు తీసుకున్న రుణాలపై వడ్డీలు రద్దు చేస్తాం-రెండేళ్ల పాటు వడ్డీలేని రుణాలు ఇస్తాం-ఇతర ప్రభుత్వ సంబంధిత పనులు నిర్వహిస్తున్న జీవికా గ్రూప్ మహిళలకు ప్రతినెలా రూ.2,000 అలవెన్స్-రూ.5,00,000 వరకూ బీమా సౌకర్యం-రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులంది రనీ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తీసుకుంటాం.ఇంటింటికీ ఒక ప్రభుత్వ ఉద్యోగంప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి తేజస్వి యాదవ్ ఇప్పటికే మరో కీలక వాగ్దానం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఇంటింటికి ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పిస్తామని అక్టోబర్ 9న ప్రకటించారు. ప్రభుత్వం వచ్చిన 20 రోజుల్లోనే ఉద్యోగాల గ్యారెంటీకి సంబంధించిన కొత్త చట్టం తీసుకువస్తామన్నారు. 20 నెలల్లో రాష్ట్రమంతటికీ వర్తించేలా చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలేని ఒక్క ఇల్లు కూడా ఉండదని భరోసా ఇచ్చారు.

# ఆ ఎన్నికలకు ఇక్కడి నుంచి సొమ్ము : ఎంపీ రాఘవేంద్ర



**బెంగళూరు:** బిహార్ శాసనసభ ఎన్నికలకు కర్ణాటక నుంచి భారీగా నగదు సమకూరుస్తున్నారని శివమొగ్గ ఎంపీ బీవై రాఘవేంద్ర ఆరోపించారు. ఈ అంశంపై గడిచిన కొన్నిరోజులుగా రాష్ట్ర రాజకీయాలలో కొనసాగుతోంది. సుమారు 2వేల కోట్ల రూపాయలు సమకూర్చాలని అధిష్ఠానం అల్టిమేటం ఇచ్చిందని అందుకే ఇటీవల సీఎం మంత్రులకు విందు పేరిట టార్గెట్ ఇచ్చారని ప్రతిపక్షనేత అశోక్ ఘాటుగా విమర్శించిన విషయం విదితమే.తాజాగా సోమవారం ఎంపీ రాఘవేంద్ర వ్యాఖ్యలపై డీసీఎం డీకే శివకుమార్సున్నితంగా మందలించారు. బీజేపీ, జేడీఎస్?లో కొంతమంది హిట్ అండ్ రన్ నేతలు ఉన్నారని వారి తరహాలో నీవెందుకు వ్యవహరిస్తావంటూ మందలించారు. అయితే ఐటీబీటీశాఖ మంత్రి ప్రియాంకఖర్గే ఎక్స్ ద్వారా మంగళవారం విరుచుకుపడ్డారు. హైకమాం డ్‌కు సమర్పణమస్తు చేసిన గొప్ప బీజేపీదే అన్నారు. బీజేపీ హైకమాండ్‌కు రూ.1800 కోట్లు కప్పం ఇచ్చిన విషయం వేదికపైనే యడియూరప్ప, దివంగత అనంతకుమార్ సంభాషణలో బహిరంగమైంది మరచిపో యారా. అంటూనే మరోసారి గుర్తు చేశామన్నారు. బీజేపీలో సీఎం పోస్టుకు రూ.2500 కోట్లు చెల్లించాలని, మంత్రి కావాలంటే రూ.60-70 కోట్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు వ్యా ఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. బీజేపీ నాయకులు మొదట పార్టీని చక్కదిద్దుకోవాలని తర్వాత విమర్శలకు దిగాలన్నారు.

# రాష్ట్రపతికి తప్పిన ప్రమాదం



**తిరువనంతపురం, అక్టోబర్ 22:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రమాదం తప్పింది. బుధవారం ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కేరళలో కొచ్చిలోని ప్రమదం స్టేడియంలో ల్యాండింగ్ అయింది. ఆ సమయంలో ఈ హెలికాప్టర్ ఒక వైపునకు భూమిలోకి కూరుకుపోయింది. దీంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అప్రమత్తమైయ్యారు. వారంతా కలిసి ఒరిగిపోయిన హెలికాప్టర్‌ను సరి చేశారు. దీంతో భద్రతా సిబ్బంది సాయంతో ముర్ము.. హెలికాప్టర్ నుంచి కిందకి దిగారు. అయితే ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.కేరళలో పర్యటన కోసం.నాలుగు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం కేరళ రాజధాని తిరువనంతపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్‌లో ఆమెకు ఆ రాష్ట్ర గవర్నర్, సీఎంతోపాటు ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. అయితే ఈ పర్యటనలో భాగంగా శబరిమల, శివగిరిలోని దేవాలయాలను రాష్ట్రపతి ముర్ము సందర్శించుకోని.. ప్రత్యేక పూజలు చేయనున్నారు. అలాగే రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి కె. ఆర్. నారాయణన్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. పాలలో సెయింట్ థామస్ కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో ఆమె పాల్గొంటారు. అదే విధంగా ఎర్నాకుళంలోని సెయింట్ థెరిసా కళాశాల శతాబ్ది ఉత్సవాల్లో సైతం రాష్ట్రపతి పాల్గొనున్నారు.ఇక ఈ రోజు షెడ్యూల్ ప్రకారం.. రాష్ట్రప్రతి ముర్ము పర్యటన వివరాలు.. బుధవారం ఉదయం 9.25 గంటలకు హెలికాప్టర్‌లో నీలక్కల్‌కు బయలుదేరి 11.50 గంటలకు శబరిమల చేరుకుంటారు. శబరిమలలో కొలువు తీరిన అయ్యప్ప స్వామి వారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడి అతిథి గృహానికి చేరుకుని భోజనం చేసి విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత సాయంత్రం 4.20 గంటలకు శబరిమల నుంచి బయలుదేరి తిరువనంతపురంకు చేరుకుని.. రాజ్‌భవన్‌కు వెళ్తారు. మరోవైపు రాష్ట్రపతి పర్యటన సందర్భంగా శబరిమలలో భారీగా ఆంక్షలు విధించారు. అలాగే అత్యధిక సంఖ్యలో పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు.

# బిహార్ ఎన్నికల్లో మోదం- ఖేదం: గుట్టగా చక్కబెట్టుకున్న ఎన్‌డీఏ- మహాకూటమిలో సీట్ల కుంపటి



**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది. రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 255 చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపామని విపక్ష ఇండియా (మహా గఠ్‌బంధన్) కూటమి ప్రకటించింది. అంటే 12 సీట్లలో విపక్ష కూటమిలోని మిత్రపక్షాలు పరస్పరం ఢీకొంటున్నాయి. వీటిలో కేవలం 4 చోట్ల మిత్రపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉంది. ఈ నాలుగు సీట్లలో స్నేహపూర్వక పోటీకి సిద్ధమవుతున్నాయి. దీంతో 8 సీట్లలో మహాకూటమి పార్టీలు తలపడం ఖాయమైంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికకు ఇదే దర్శనమని రాజకీయ పండితులు అంటున్నారు. పలుచోట్ల కాంగ్రెస్-సీపీఐ, కాంగ్రెస్-ఆర్‌జేడీ అభ్యర్థులు తలపడుతున్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ నుంచి బరిలోకి దిగిన నలుగురు అభ్యర్థులు చివరి నిమిషంలో నామినేషన్లు విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఈ పరిణామం ఆయనకు పెద్ద తలనొప్పిగా మారింది. మరోవైపు అధికార ఎన్‌డీఏ కూటమి రెబల్స్‌తో నామినేషన్లు విత్‌డ్రా చేయించింది. తద్వారా కూటమిలోని పార్టీల నడుమ ఓట్ల చీలిక జరగకుండా జాగ్రత్తపడింది. ఈనేపథ్యంలో ఎన్నికల సంగ్రామంలో ఏ కూటమి ముందంజలో నిలిచింది? అసమ్మతిని ఎన్‌డీఏ కూటమి పెద్దలు ఎలా హ్యాండిల్ చేశారు? విపక్ష మహా గఠ్?బంధన్?లో పగుళ్లకు దారితీసిన కారణాలు ఏమిటి ఈ కథనంలో చూద్దాం.ఆర్‌జేడీ ఆధిపత్య ధోరణిమాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) తన పంతాన్ని నెగ్గించుకుంది. విపక్ష ఇండియా కూటమిలో అత్యధిక అసెంబ్లీ సీట్లు ఈ పార్టీయే దక్కించుకుంది. 143 స్థానాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రాష్ట్రంలోని మొత్తం 243 స్థానాల్లో ఇది దాదాపు 59 శాతానికి సమానం. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకునే మరోసారి ఆర్‌జేడీ నమ్ముకుంది. తమకు ఆ రెండు వర్గాల మద్దతు లభించి తీరుతుందనే నమ్మకంతో మెజారిటీ సీట్లలో బరిలోకి దిగింది. అయితే ఆర్‌జేడీ ఆధిపత్య ధోరణి ఇండియా కూటమిలోని పలు మిత్రపక్షాలకు నచ్చడం లేదని సమాచారం. అందుకే పలుచోట్ల ఆర్‌జేడీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ నేతలు నామినేషన్లు వేశారు. ఆయా చోట్ల ఆర్‌జేడీ ఓట్లను ఈ పార్టీలు చీలిస్తే, ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల విజయ అవకాశాలు పెరిగిపోతాయి. ఆర్‌జేడీ మాత్రం ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకుంటోంది. కొన్నిచోట్ల మిత్రపక్షాలతో తమకు స్నేహపూర్వక పోటీ ఉంటుందని చెప్పుకుంటోంది.ప్రశాంత్ కిశోర్‌కు బిగ్ షాక్ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ నుంచి నామినేషన్లు వేసిన నలుగురు అభ్యర్థులు చివరి నిమిషంలో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. బ్రహ్మపూర్, దానాపూర్, తారాపూర్, మోతిహారిలకు చెందిన జన్ సురాజ్ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో రాజకీయ మాంత్రికుడు పీకేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. దీనిపై ప్రశాంత్ కిశోర్ భగ్గుమన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే తమ అభ్యర్థులు నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం హోంమంత్రి అమిత్ షా, బిహార్ బీజేపీ ఇంఛార్జి ధర్మేంద్ర ప్రధాన్‌లు తమ అభ్యర్థులను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి ఒత్తిడి వల్లే తమ అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు.గుట్టుగా చక్కబెట్టుకున్న ఎన్‌డీఏసీట్ల పంపకాల వ్యవహారాన్ని అధికార ఎన్‌డీఏ కూటమి గుట్టుగా చక్కబెట్టుకుంది. బీజేపీ 101 సీట్లు, జేడీయూ 101 సీట్లు, ఎల్‌జేపీ 29, హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 6, ఉపేంద్ర కుశ్వాహాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా 6 సీట్లను పొందాయి. సీట్ల పంపకాల అంశంపై ఎన్‌డీఏ కూటమి సంయుక్త విలేకరుల సమావేశాన్ని నిర్వహించలేదు. అయినప్పటికీ నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన వెంటనే ఈ కూటమిలోని ప్రతి పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. అభివృద్ధి, స్థిరత్వం నినాదంతో సీఎం నీతీశ్ కుమార్ పట్నా నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం 63 మంది దుర్మరణం



**ఉగాండా, అక్టోబర్ 22:** నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. నిర్లక్ష్యం, అతివేగం, మద్యం మత్తులో డ్రైవింగ్ వంటి వివిధ కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. కొందరు డ్రైవర్లు చేసే తప్పుకు.. అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా.. ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. తాజాగా ఓ ఘోర రోడ్డు( ప్రమాదంలో 63 మంది మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.ఉగాండా రాజధాని కంపాలలో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 63 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. కంపాలలో ఓ రోడ్డుపై పలు వాహనాలు పరస్పరం ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. గులు ప్రాంతంలోని హైవేపై ఓ బస్సు డ్రైవర్ లారీని ఓవర్‌టేక్ చేస్తూ.. ఎదురుగా వస్తున్న మరో బస్సును వేగంగా ఢీకొట్టాడు. వెంటనే డ్రైవర్ బస్సును మరో వైపునకు తిప్పాడు. అదే సమయంలో పక్కనే బస్సుకు ఎదురుగా వస్తున్న రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి.దీంతో నియంత్రణ కోల్పోయిన పలు వాహనాలు వరుసగా ఢీకొట్టుకొని రోడ్డుపై బోల్తా పడ్డాయి. ఈ ఘటనలో స్పాట్ లోనే పలువురు మృతి చెందగా..మరికొందరు ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయినట్లు తెలుస్తుంది. మృతదేహాలను పోస్టుమార్టానికి, గాయపడిన క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని అధికారులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. తమ దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ఓవర్ టేకింగ్ చేస్తుండమేనని.. వాహనదారులు రోడ్లపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉగాండా ప్రజలు కోరారు.

# శ్వేతా సుమన్ ఔట్ మహాఘట్‌బంధన్‌కు దెబ్బ మీద దెబ్బ



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాఘట్‌బంధన్ కు మరో గట్టి దెబ్బ తగలింది. కైమూర్ మోహనియా నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న ఆర్జేడీఅభ్యర్థి శ్వేతా సుమన్ నామినేషన్‌ను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. శ్వేతాసుమన్ 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని చౌందౌలి జిల్లావాసిగా నామినేషన్ పత్రంలో పేర్కొన్నారు. అయితే 2025 ఎన్నికల్లో బిహార్ నివాసిగా పేర్కొన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఫిర్యాదు చేయడంతో ఆమె నామినేషన్‌ను మంగళవారం నాడు ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.దీనికి ముందు ఈస్ట్ చంపరాన్‌లోని సుగౌలి నియోజకవర్గం నుంచి కూడా విపక్షానికి ఎదురుదెబ్బ తగిలింది. సాంకేతిక కారణాలతో వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ అభ్యర్థి శశి భూషణ్ సింగ్ నామినేషన్‌ను ఈసీ తోసిపుచ్చింది. వీఐపీ రిజిస్టర్ చేసిన ప్రాంతీయ పార్టీ కాకపోవడంతో ఆయన నామినేషన్‌కు 10 మంది ప్రపోజర్లు అవసరం. అయితే ఆర్జేడీ నిబంధలన నేపథ్యంలో ఒక్క ప్రపోజర్ పేరునే ఆయన సమర్పించారు. దాంతో ఆయన అభ్యర్థిత్వాన్ని అనర్హమైనదిగా ఈసీ ప్రకటించింది. కాగా, ఆర్జేడీ రెబల్ అభ్యర్థి ఓం ప్రకాష్ చౌదరి నామినేషన్ కూడా చెల్లలేదు. ఆయన నామినేషన్ పేపర్‌లో పలు ఖాళీలు ఉండటంతో నామినేషన్ చెల్లలేదు. మహాఘట్‌బంధన్‌లో సంస్థాగత లోపాలకు ఈ పరిణామాలు అద్దంపట్టినట్టు చెబుతున్నారు.తొలి విడత పోలింగ్‌కు నామినేషన్ల దాఖలు గడువు అక్టోబర్ 17వ తేదీతో ముగియగా, రెండో విడత పోలింగ్‌కు నామినేషన్ల దాఖలు గడువు ఈనెల 20తో ముగిసింది. 243మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# విజయ్‌కి హెచ్చరిక మా కూటమిలో చేరకుంటే మీ పార్టీ గల్లంతే



**చెన్నై:** వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) అన్నాడీఎంకే కూటమిలో చేరకపోతే ఆ పార్టీ పత్తాలేకుండా పోతుందని మాజీ మంత్రి, శాసనసభాపక్ష ఉపనాయకుడు ఆర్బీ ఉదయ్?కుమార్ హెచ్చరించారు. మదురైలో దీపావళి వేడుకల్లో భాగంగా తెప్పకుళం ముక్తీశ్వరాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఆయన 'అమ్మా చారిటబుల్ ట్రస్ట్' తరఫున భక్తులకు అన్నదానం చేశారు. ఆ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించటమే ప్రధాన లక్ష్యంగా అన్నాడీఎంకే బీజేపీతో పొత్తు కుదుర్చుకుందని, త్వరలో మరిన్ని పార్టీలు తమ కూటమిలో చేరనున్నాయని చెప్పారు.అన్నాడీఎంకే మెగా కూటమిలో టీవీకే చేరటానికి అనువైన సమయం ఇదేనన్న విషయాన్ని ఆ పార్టీ నేత విజయ్ గ్రహించాలని సూచించారు. అన్నాడీఎంకే కూటమిలో టీవీకే చేరకపోతే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆ పార్టీ గల్లంతవుతుందని, డీఎంకే ఆ పార్టీని నాశనం చేయడం తథ్యమని ఆర్బీ ఉదయకుమార్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెగాస్టార్ చిరంజీవి రాజకీయ పార్టీని ప్రారంభించినప్పుడు ఎన్నికల పొత్తుపై సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్లే రాజకీయాల్లో రాణించలేకపోయారని,జనసేన నేత పవన్‌కళ్యాణ్ సరైన సమయంలో పొత్తుపై చక్కటి నిర్ణయం తీసుకోవడం వల్ల పార్టీ బాగుపడటమే కాకుండా ఆయన ఉప ముఖ్యమంత్రి పదవి కూడా చేపట్టిన విషయాన్ని విజయ్ గుర్తు చేసుకుంటే మంచిదన్నారు. డీఎంకేను గద్దె దింపటానికే అన్నాడీఎంకే బీజేపీతో పొత్తు కుదుర్చుకుందని, మళ్ళీ రాష్ట్రంలో డీఎంకే అధికారంలోకి వస్తే టీవీకేకి పుట్టగతులుండవని, ఆ తర్వాత విజయ్‌ని ఆ దేవుడు కూడా కాపాడలేడని హెచ్చరించారు.

# చివరి దశలో నా తండ్రి రాజకీయ జీవితం



**కర్ణాటక :** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తనయుడు యతీంద్ర తన తండ్రి గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తన తండ్రి రాజకీయ జీవితం చివరి దశలో ఉందని ఆయన చెప్పారు. అంతేగాక కర్ణాటకలో కాంగ్రెస్ నాయకత్వాన్ని చేపట్టడానికి సతీశ్ ఝుర్కిహొళి అర్హుడని ఆయన అభిప్రా యపడ్డారు.యతీంద్ర వ్యాఖ్యలు కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై సంకేతాలు ఇస్తున్నట్లుగా ఉన్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రి కుమారుడే ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బెళగావి జిల్లాలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో యతీంద్ర మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు.రాజకీయాల్లో తన తండ్రి చివరి దశలో ఉన్నారని, ఈ సమయంలో బలమైన, ప్రగతిశీల భావజాలం కలిగిన నాయకుడు ఆయనకు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకంగా ఉంటారని పేర్కొన్నారు. సతీశ్ ఝుర్కిహొళికి ఆ లక్షణాలు ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నడిపించేందుకు ఆయన సరైన వ్యక్తి అని అన్నారు.పెద్ద బాధ్యతలు స్వీకరించడానికి ఆయన సిద్ధంగా ఉండాలని యతీంత్ర చెప్పారు. పెద్ద బాధ్యత అంటే ముఖ్యమంత్రి మార్పును ఉద్దేశించే యతీంద్ర ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా సీఎం మార్పు అంశంపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య ఇప్పటికే పరోక్షంగా వాగ్వాదం జరుగుతున్నది. ఈ సమయంలో సతీశ్ పేరు తెరపైకి రావడం గమనార్హం.

# భారత్‌లో దీపావళి పటాకుల మోత



**ఢిల్లీ :** దీపావళి రోజున దేశవ్యాప్తంగా పటాకుల మోత మోగింది. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి బాంబులు కాల్చారు. యావత్ దేశవ్యాప్తంగా దీపావళి ఒకేరోజున 62వేల టన్నుల మందుగుండు సామగ్రిని ఉపయో గించారు. పర్యావరణ సంస్థ ఎనర్జీ అండ్ క్లైమేట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా పేర్కొంది. గతేడాది పోలిస్తే దాదాపు 13శాతం ఎక్కువగా ఉందని తెలిపింది. రష్యా-క్రెయిన్ యుద్ధంతో పోలిస్తే ఒకే దీపావళి రోజు రాత్రి కాల్చిన మందుగుండు సామగ్రి.. ఆ యుద్ధంలో మూడురోజులు ఉపయోగించిన బాంబులకు సమానం.ప్రపంచ పర్యావరణ సంస్థ ఎనర్జీ అండ్ క్లైమేట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ప్రకారం.. వివిధ జాతీయ, అంతర్జాతీయ అంచనాలు దీపావళికి గన్‌పౌడర్ వినియోగం అపూర్వమైందని సూచిస్తున్నాయి. ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ డేటా ఆధారంగా బాణాసంచ తయారీలో మాత్రమే ఉపయోగించిన గన్‌పౌడర్ మొత్తం 62వేల టన్నులుగా అంచనా. ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబయి, చెన్నై, జైపూర్ సహా 12 కీలక నగరాలను కవర్ చేస్తూ ఈసీఐయూ జరిపిన సర్వేలో 61,500 నుంచి 63వేల టన్నుల వరకు పేలుడు పదార్థాలు ఉపయోగించినట్లుగా పేర్కొంది. ఇదిలా ఉండగా.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ , నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రాథమిక రసాయన డేటా ఆధారంగా ఈ సంఖ్యను దాదాపు 59వేల టన్నులు. సగటున దీపావళి సందర్భంగా దాదాపు 62వేలు టన్నుల గన్‌పౌడర్‌ను కాల్చారు. ఈ గణాంకాలు పూర్తి వివరాలు నవంబర్‌లో వెల్లడవనున్నాయి.స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.

నిజం నిర్భ్యంగా చర్చ
తెలుగు దిన పత్రిక
గురువారం, అక్టోబర్ 23, 2025



# నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం



**అమరావతి, అక్టోబర్ 22:** ఏపీ హాట్ టాపిక్ గా మారిన నకిలీమద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులను పోలీసుల కస్టడీకి ఇస్తూ ఎన్టీఆర్ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబరు 24 నుంచి అక్టోబరు 30 వరకు ఏడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇస్తూ జిల్లా కోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఏ1 ఉన్న అద్దేపల్లి జనార్ధన్ ను ఈ నెల 24న అదుపులోకి తీసుకుని 30న జైల్లో అధికారులు అప్పగించనున్నారు. ప్రస్తుతం అద్దేపల్లి జనార్ధన్ నెల్లూరు జిల్లా జైల్లో ఉన్నాడు. అలానే విజయవాడ జైల్లో ఉన్న ఏ2 జగన్మోహన్ ను కూడా పోలీసులు విచారించనున్నారు. అతడిని కూడా ఈనెల 24 నుంచి 30 వరకు ఎక్సైజ్ పోలీసులు తమ అదుపులోకి తీసుకోనున్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపి.. అనంతరం నిందితులను జైలుకు తరలించనున్నారు.ములకలచెరువు ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలలో నమోదైన కేసుల్లో మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చారు. ఇబ్రహీంపట్నంలో బయటపడిన నకిలీ సరకు వ్యవహారంలో జనార్ధనరావు సోదరుడు జగన్మోహనరావును ఇప్పటికే అరెస్టు చేశారు. అలానే మద్యం కేసులో పదిమంది నిందితులను ఎక్సైజ్ పోలీసులు విచారించారు. మదనపల్లి సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న పదిమంది నిందితులను ఎక్సైజ్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ముందుగా వైద్య పరీక్షల నిమిత్తం నిందితులను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు అనంతరం మదనపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయానికి నిందితులను తీసుకెళ్లి.. విచారణ జరిపారు.

# ఉక్కుపాదంతో అణచివేస్తాం తుని ఘటనపై మంత్రి లోకేశ్

**అమరావతి, అక్టోబర్ 22:** కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.కాగా.. తుని గురుకుల పాఠశాల




విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యా డు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# భీమవరం డీఎస్పీకి బాసటగా రఘురామ డిప్యూటీ సీఎం

**అమరావతి, అక్టోబర్ 22:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. భీమవరం డీఎస్పీ జయసూర్య పరిధిలో పేకాట శిబిరాలు పెరిగి పోయాయని. సివిల్ వివాదాల్లోనూ ఆయన తలదూరుస్తున్నా రంటూ డీఎస్పీ జయసూర్యపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ వ్యవహారం ఏకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరకూ చేరిన సంగతి తెలిసిందే. దీంతో పవన్ కళ్యాణ్ పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీకి మంగళవారం ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. డీఎస్పీ జయసూర్య వ్యవహార శైలి మీద నివేదికను సమర్పించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యక్రమాలకు అండగా ఉండటం ఏమిటంటూ పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకూడదని.. అలాంటి విషయాలను తమ ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించదంటూ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో పేకాట శిబిరాల నిర్వహణ, వీటిపై పోలీసు అధికారుల దృష్టికి వచ్చిన వివరాలు, ఆ ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని డీజీపీని ఆదేశించారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం మరో మలుపు



తిరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్యకు మద్దతుగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. డీఎస్పీ జయసూర్య వ్యవహార శైలి మీద డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తే.. డిప్యూటీ స్పీకర్ సపోర్టుగా మాట్లాడటం ఇప్పుడు రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.లిఐదు ఎకరాలలోపు రైతులకు గుడ్ న్యూస్.. రూ.2 లక్షలు ఇస్తారు.. దరఖాస్తు చేసుకోండి.డీఎస్పీ జయసూర్యకు సపోర్టుగా రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలుతనకున్న సమాచారం మేరకు భీమవరం డీఎస్పీ జయసూర్యకు మంచి ట్రాక్ రికార్డు ఉందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పుకొచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాలో పేకాట, జూదంపై పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేశారన్నారు. అందుకే భీమవరం డీఎస్పీ జయసూర్యపై అభియోగాలు వస్తున్నాయేమోనని రఘురామకృష్ణరాజు అనుమానం వ్యక్తం చేశారు. అలాగే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గంలో ఎలాంటి జూద శిబిరాలు లేవని రఘురామ స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేకాటపై ఉక్కుపాదం మోపుతోందని రఘురామకృష్ణరాజు చెప్పుకొచ్చారు. అయితే డీఎస్పీ తీరుపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నివేదిక కోరటం.. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆయనకు అనుకూలంగా మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# జేసీకి షాక్ చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ



**అనంతపురం:** ఏఎస్పీ రోహిత్‌పై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్య లపై జిల్లా ఎస్పీ జగదీష్ స్పందించారు. ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిజాయితీగా పనిచేసే అధికారిపై బెదిరింపు ధోరణి తగదని హితవుపలికారు. ఇలా బెదిరింపు ధోర ణితో మాట్లాడటం చట్టరీత్యా నేరమ న్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి గన్ లైసెన్స్ పైనా లీగల్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్‌పై జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన తెలిసిందే. ఏఎస్పీ రోహిత్‌కు చదువు మాత్రమే ఉందని.. బుద్ధి, జ్ఞానం లేదంటూ జేసీ విమర్శించారు. ఈ ఉద్యోగానికి రోహిత్ కుమార్ చౌదరి అనర్హుడని స్పష్టం చేశారు. ఏఎస్పీ కార్యాలయం ముందు తాను నిరసన చేస్తే.. రోహిత్ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నాడని ఆరోపించారు. తాడిపత్రిలో ఎక్కడైనా ఘర్షణలు జరిగి రాళ్లు రువ్వుకుంటే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి విమర్శించారు.

# చంద్రబాబు యూఏఈ పర్యటనలో ఏపీకి గుడ్ న్యూస్ రూ.100 కోట్లు విరాళం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రపంచస్థాయి గ్రంథా లయం నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ దిశగా కీలక అడుగు పడింది. రాజధాని అమరావతిలో గ్రంథాలయం నిర్మాణానికి శోభా గ్రూప్ రూ.100 కోట్లు విరాళం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈ పర్యటనలో.. శోభా గ్రూప్ ఫౌండర్, చైర్మన్ పీఎన్సీ మీనన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రూ.100 కోట్లతో అమరావతిలో ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీ నిర్మించేందుకు శోభా గ్రూప్ ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వరల్డ్ క్లాస్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు రూ.100 కోట్ల విరాళం ప్రకటించటంపై చంద్రబాబు వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పీ4 విధానంలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వారికి వివరించారు.భీమవరం డీఎస్పీకి బాసటగా రఘురామ.. డిప్యూటీ సీఎం ఫిర్యాదు చేస్తే.. డిప్యూటీ స్పీకర్ క్లీన్ చిట్ ఇస్తున్నారా?అమరావతిని ప్రపంచంలో అత్యుత్తమ




నగరంగా నిర్మిస్తున్నట్లు తెలిపిన సీఎం..రాజధాని నిర్మాణంలో శోభా రియాల్టి సంస్థ కూడా భాగస్వామి కావాలని ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని శోభా గ్రూప్ ఛైర్మన్ పీఎన్సీ మీనన్‌ను కోరారు. శోభా రియాల్టీ లాంటి దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సరైన గమ్యస్థానం ఏపీ అని పేర్కొన్నారు. మూడేళ్లలో రాజధాని అమరావతిలో రహదారులు, నీటి సదుపాయం, నైపుణ్యం ఉన్న మానవ వనరులు వంటి మౌలిక సదుపాయాలు సిద్ధం చేస్తామ న్నారు. విశాఖలో గూగుల్ డేటా ఏఐ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు కానున్నాయని చంద్రబాబు వివరిం చారు. తిరుపతి, విశాఖ, అమరావతికి ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయని వివరించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని శోభా గ్రూప్ ఫౌండర్ ఛైర్మన్ మీనన్‌ను చంద్రబాబు ఆహ్వానించారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్‌డ్రగ్ పార్కును అడ్డుకుంటాం



**అమరావతి :** ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఒకమాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరో మాట్లాడటం టీడీపీకి అలవాటేనని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. అనకాపల్లి జిల్లాలో బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న దీక్షలను బుధవారం వైసీపీ నాయకులు సందర్శించి మత్స్యకారులకు సంఘీభావం ప్రకటించారు.అనంతరం బొత్స మీడియాతో మాట్లాడారు. బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటును వైసీపీ అడ్డుకుంటుందని తెలిపారు. తాము పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకం కాదన్నారు. అయితే ప్రజల ప్రాణాలను హరించే పరిశ్రమలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. గతంలో మంత్రి అనిత ఎన్నికలకు ముందు బల్క్‌డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని చెప్పి, ఇప్పుడు దాని ఏర్పాటు ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మత్స్యకారుల దీక్షా శిబిరాన్ని సందర్శించామని, త్వరలోనే దీక్ష శిబిరాన్ని జగన్ సందర్శిస్తారని వెల్లడించారు. సమస్యపై నిలదీస్తున్న ప్రజలపై ప్రభుత్వం పెడుతున్న కేసులను వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎత్తివేస్తామని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని తెలిపారు.

# అప్పుడేం చేశారు గాడిదలు కాశారా వైసీపీపై మంత్రి ఫైర్


**విజయవాడ, అక్టోబర్ 22:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫైర్ అయ్యారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. రూ.5వేల కోట్ల పనులకు రూ.500 కోట్ల పనులే చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో 10 మెడికల్ కళాశాలలు పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు.జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు మంత్రి సత్యకుమార్. జగన్ తిరిగి అధికారంలోకి రావడం కల్ల అని ఎద్దేవా చేశారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే 70 శాతం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం



ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలు కాశారా? అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.ఉద్దానం విషయంలోనూ రాద్ధాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబు తారని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై చర్చిస్తున్నామని.. సర్దుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# వైసీపీ నేత దాల్‌మిల్ సూరి అరెస్ట్

**శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 22:** వైసీపీ నేత దాల్ మిల్ సూరిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో 57 ఆర్థిక నేరాల కేసులు ఉన్నాయి. దాల్ మిల్ సూరి డొల్ల కంపెనీలతో రైతులను కోట్ల రూపా యలు మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పలువురు బాధితులు కూడా అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాల్ మిల్ సూరిపై ఇప్పటికే పీడియాక్ట్ న మోదు చేశారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడు తూ.'డొల్ల కంపెనీలతో రైతులను మోసం చేసి పోలీస్ కళ్లు కప్పి తిరుగుతున్న దాల్ మిల్ సూరిని అరెస్ట్ చేశాము. అతని తమ్ముడు పాండు, కుటుంబసభ్యులతో కలిసి రైతులు, వ్యాపారస్తులను మోసగించిరూ.300 కోట్ల సంపాదించారు. కుటుంబసభ్యుల పేర్లతో, అతని బినామీ పేర్ల మీద ఉన్న ఆస్తులను జప్తు చేస్తాం.ఎవరైనా రైతులను మోసగించి పదే పదే ఇటువంటి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు' అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే సూరిపై కొత్తచెరువు పీఎస్ లో 20 కేసులు, నెల్లూరు రూరల్ పీఎస్ లో 16 కేసులు నమోదయ్యాయి. అలానే లుకౌట్ నోటీసులు కూడా సూరిపై జారీ అయ్యాయి. ఎట్టకేలకు శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు దాల్ మిల్ సూరిని అరెస్ట్ చేశారు.



# వారి సారథ్యంలో ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు: మాధవ్

**విజయవాడ, అక్టోబర్ 22:** ఏపీకి కేంద్రం నుంచి లక్షన్నర కోట్ల సాయం అందిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు మాధవ్ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. లక్షా 80వేల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. రూ.11,444 కోట్లతో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి నిధులు కేటాయించారని చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ ద్వారా 15 బిలియన్ డాలర్ల ఒక లక్షా 25వేల కోట్లతో విశాఖకు రావడం డబుల్ ఇంజన్ గ్రోత్‌కు ఒక చిహ్నమని పేర్కొన్నారు. విశాఖను గ్లోబల్ గ్రోత్ సెంటర్‌గా మార్చేలా అనేక కంపెనీలు, ఐటీ సంస్థలు వస్తున్నాయని వెల్లడించారు మాధవ్.ప్రధాని మోడీ నేతృత్వంలో ఈ ప్రాజెక్టులన్నీ ముందుకు తీసుకురావడం, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ రావడం వల్ల ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. కర్ణాటక వంటి పక్క రాష్ట్రాలకు కంటగింపుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు దగా కోరు రాజకీయాలు చేస్తూ.. వారి వైఫల్యాలను వారే బయట పెట్టుకుంటున్నారని విమర్శించారు. కర్ణాటకలో ఫెయిల్ గవర్నమెంట్ ఉంది కాబట్టే.. ఆ పార్టీ తరపున వారు ఆక్రోశం వెలిబుచ్చుతున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ, చంద్రబాబులు అసాధ్యమైన అంశాన్ని సాధించి.. ప్రపంచ వ్యాప్తంగా ఏపీ గురించి చర్చించుకునేలా చేశారని ఏపీ బీజేపీ చీఫ్ తెలిపారు.కృత్రిమ మేధస్సుతో అనేక ప్రయోగాలకు విశాఖ వేదిక కాబోతుందన్నారు. ఎనర్జీ సోర్స్ కింద సోలార్, విండ్, హై




ఎనర్జీలను వాడేందుకు గ్రీన్ ఎనర్జీ తయారవుతుందన్నారు. టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాన్ ఫ్యాక్చరింగ్‌లో యువత ప్రతిభకు చైనా తర్వాత ఏపీకే అవకాశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అమెరికాలో ఆంక్షలు ఉండటంతో భారత దేశంలోనే వీరంతా ఉండబోతున్నారని అన్నారు. ఐదేళ్లల్లో ఐదు లక్షల ఉద్యోగాలు యువతకు వస్తాయని ప్రకటించారు. నరేంద్ర మోడీ, రాష్ట్ర ప్రభుత్వం సారథ్యంలో ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. వైజాగ్ – చెన్నై కారిడార్, బెంగుళూరు – చెన్నై కారిడార్, రాయలసీమ వైపు మరో కారిడార్‌లు రాబోతున్నాయని మాధవ్ అన్నారు. డిఫెన్స్ క్రస్టల్స్, అతిపెద్ద రిఫైనరీ, జాతీయ రహదారుల కనెక్టివిటీ అన్ని ప్రాంతాలకు పెరగడం ద్వారా అభివృద్ధి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఎలక్ట్రానిక్ వెహికల్ తయారు చేసే కంపెనీలు, జిందాల్ సంస్థలు, పవర్ హౌస్‌లు ఏపీకి రాబోతున్నాయని. డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాయలసీమ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మన రాజధాని అమరావతిలో గత ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయిందని. అమరావతితో వారంతా ఆటలాడుకుని నాశనం చేశారని మండి పడ్డారు. మోడీ సారథ్యంలో ఇప్పుడు అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయించారన్నారు. అమరావతి నుంచి అనంతపురం వరకు జాతీయ రహదారుల అనుసంధానం కాబోతున్నాయని తెలిపారు. ఏపీ జీవనాడి పోలవరం నిర్మాణం కోసం కేంద్రం ఐదు వేల కోట్లు కేటాయించిందని అన్నారు. కుడి, ఎడమ కాలువ పనులు పూర్తి చేసి త్వరలోనే ప్రాజెక్టు పూర్తి చేస్తారని వెల్లడించారు. ఏపీని అన్ని విభాగాల్లో అభివృద్ధి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అడుగులు వేస్తున్నాయన్నారు. ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో.. ప్రతిఒక్కరూ స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశ ఆర్థికాభివృద్ధికి దేశ ప్రజలంతా సహకారం అందించాలని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ కోరారు.

# అరుణాచల క్షేత్ర విశిష్టత తెలుసా!

అరుణాచలం భారతదేశ వ్యాప్తంగా ప్రజలకు తెలిసిన శైవ క్షేత్రం. కేవలం భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు, శైవ భక్తులకు అరుణాచల క్షేత్రం గురించి తెలిసే ఉంటుంది. చాలా మందికి అరుణాచలంలో శివుడు వెలసి ఉన్నాడని తెలుసు. కానీ ఆ క్షేత్ర విశిష్టత తెలిసిన వారు మాత్రం కొందరే ఉంటారు. అరుణాచల క్షేత్రంలోకి ఆ శివుడి అనుమతి లేనిదే అడుగు పెట్టలేరని, ఆ స్వామి దర్శనం జరగదని అంటుంటారు. అదే విధంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు చాలా విశిష్టత ఉంది. ఇంతకీ అరుణాచల చరిత్ర ఏంటి? ఈ పుణ్యక్షేత్ర దర్శనం వల్ల జరిగేదేంటి? తెలుసుకుంటే శివుడు పంచభూతాలను ఆవరించుకుని ఉంటాడు. దీనికి తగ్గట్టే పంచభూతాలలో ఒక్కో స్వరూపానికి గుర్తుగా ఒక్కో చోట శివ లింగాలు వెలసాయి. ఇవి కూడా స్వయంభూ లింగాలే. పంచభూతాలలో అగ్ని కూడా ఒకటి. ఆ అగ్నికి ప్రతిరూపంగా అగ్నిలింగంగా శివుడు అవతరించిన పవిత్ర ప్రదేశమే అరుణాచలం. అరుణాచల గిరి ప్రదక్షిణ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయని పురణాలు చెబుతున్నాయి. పంచ భూత



శివలింగ క్షేత్రమైన అరుణాచలంలో అరుణ గిరినే సాక్షాత్తూ దైవస్వరూపంగా భావిస్తారు.

**అరుణగిరి ప్రదక్షిణ చేస్తే..**

అరుణాచలం దర్శించే చాలా మంది అరుణగిరి ప్రదక్షిణ చేస్తుంటారు. అరుణగిరి ప్రదక్షిణ చేస్తే సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడి చుట్టూ ప్రదక్షిణం చేసినట్టు అని చెబుతారు. ఈ గిరి ప్రదక్షిణలో మరొక ప్రత్యేకత ఉంది. ఈ ప్రదక్షిణలో వేసే ప్రతి అడుగు కూడా జన్మజన్మల పాపాలను కడిగేస్తుందట. చాలామంది అరుణాచల క్షేత్రం దర్శించినప్పుడు అరుణగిరి ప్రదక్షిణ చేస్తారు. మరికొందరు మాత్రం పౌర్ణమి తిథి చూసుకుని మరీ ఈ క్షేత్రాన్ని దర్శించి గిరి ప్రదక్షిణ చేస్తారు.గిరి ప్రదక్షిణ చేసే సమయంలో చాలా శివలింగాల దర్శనం జరుగుతుంది. వీటిలో ఇంద్రలింగం, అగ్నిలింగం, యమ లింగం, నైఋుతి లింగం,వరుణ లింగం, వాయు లింగం, కుబేర లింగం, ఈశాన్య లింగం అనే ఎనిమిది లింగాలతో పాటు అనేక ఇతర దేవాలయాలను, తీర్థాలను కూడా దర్శనం చేసుకోవచ్చు.చాలామందికి తెలియని విషయం ఏమిటంటే.. సిద్ధులు.. (అంటే అష్టసిద్ధులు పొందిన వారు, దైవిక శక్తులు సాధించిన వారు), యతీశ్వరులు..(అంటే ముల్లోకాలను జయించిన వారట. ముల్లోకాలు అంటే భూ లోకం, స్వర్గలోకం, భువనం. ఈ మూడు లోకాలలో ఉన్న సుఖాలను తుచ్ఛప్రాయంగా వదిలేసిన వారు, కఠిన సాధన చేసే వారు యతీశ్వరులుగా పిలవబడతారని పురాణ కథనాలు చెబుతున్నాయి.) అరుణగిరి ప్రదక్షిణ కు, దర్శనానికి వస్తారని చెబుతుం టారు. అరుణాచల దర్శనం చేసుకోలేక పోతున్నామని బాధపడేవారు కేవలం అరుణాచల స్మరణంతోనే ముక్తిని పొందుతారని చెబుతుం టారు. ఆ అరుణాచల పరమేశ్వరుడిని అరుణా చల శివ, అరుణాచల శివ అని ధ్యానించి నంతనే జన్మజన్మల పాపాలు నశిస్తాయని చెబుతారు. జీవితంలో ఒక్కసారి అయినా అరుణాచల దర్శనం చేసుకోవాలని కూడా అంటారు.

# పాకిస్తాన్‌లో శక్తిపీఠం - హింగ్‌లాజ్ మాత!

గోపీచంద్ కథానాయకుడుగా వచ్చిన సాహసం సినిమా గుర్తుండే ఉంటుంది. ఇందులో హీరోయిన్ (తాప్సీ) పరమభక్తురాలు. ఎన్ని కష్టనష్టాలకు ఓర్చుకునైనా పాకిస్తాన్‌లో ఉన్న 'హింగ్‌లాజ్ మాత' శక్తిపీఠాన్ని చేరుకోవాలన్న ఆశయంతో ఉంటుంది. కథానాయకుడు మరో ఆశయంతో ఆమెకు తోడుగా బయల్దేం తాడనుకోండి. ఇంతకీ ఎవరీ హింగ్‌లాజ్ మాత. శక్తిపీఠాలలో ఆమె స్థానం ఏమిటి!

సతీదేవి శరీరభాగాలు పడిన శక్తిపీఠాలు 18 అని అందరికీ తెలిసిందే. కానీ వేర్వేరు గ్రంథాలలో ఈ సంఖ్య వేర్వేరుగా కనిపిస్తుంది. 4, 51, 55, 108... ఇలా వేర్వేరుగా ఈ శక్తిపీఠాలను పేర్కొంటారు. చాలా సందర్భాలలో వాటిలో 'హింగ్‌లాజ్‌దేవి' ని కూడా ఓ శక్తిపీఠంగా పేర్కొనడం గమనించవచ్చు. పాకిస్తాన్‌లోని కరాచీకి దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో, బలూచిస్తాన్ అనే ప్రాంతంలో ఉన్నదే ఈ హింగ్‌లాజ్ దేవి ఆలయం. స్థలపురాణం ప్రకారం ఇక్కడ అమ్మవారి తలలోని కొంత భాగం పడింది. అందుకే ఇక్కడి మూర్తికి ఒక రూపు అంటూ ఉండదు. ఒక చిన్నగుహలో మట్టితో చేసిన పీఠం మీద సింధూరం పులిమిన ఒక రాయి



మాత్రమే భక్తులకు కనిపిస్తుంది. సంస్కృతంలో సింధూరాన్ని 'హింగళము' అని పిలుస్తారు. అలా ఈ దేవికి హింగ్‌లాజ్‌మాత అన్న పేరు వచ్చిందని అంటారు. మరో ఐతిహ్యం ప్రకారం ఒకప్పుడు హింగులుడనే రాక్షసుడు ప్రజలను పీడిస్తూ ఉండేవాడు. అతన్ని సంహరించేందుకు సాక్షాత్తు అమ్మవారే అవతరించారు. ఆ అమ్మ వారి నుంచి తప్పించుకుంటూ హింగులు డు ఈ గుహలోకి ప్రవేశించాడు. అతని వెనకే గుహలోకి వెళ్లిన అమ్మవారు, హింగులుడిని సంహరించారు. అలా అమ్మవారికి హింగ్‌లాజ్ దేవి అన్న పేరు స్థిరపడింది. హింగ్‌లాజ్‌దేవి ఆలయం ఇరుకైన లోయల మధ్య ఉంటుంది. ఒకప్పుడు ఈ ఆలయాన్ని చేరుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చేది. కానీ పెరిగిన సదుపాయాల దృష్ట్యా ఇప్పుడంత కష్టపడనవసరం లేదు. దాంతో నిరంతరం ఈ ఆలయం భక్తులతో సందడిగానే ఉంటుంది. ఇక ఏప్రిల్ నెలలో నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల సమయం లో అయితే... భక్తుల తాకిడి ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి అనారోగ్యం వచ్చినా, ఆపద ఏర్పడినా... హింగ్‌లాజ్ మాత ఆశీస్సులతో అవి తొలగిపోతాయని ఓ నమ్మకం. అందుకే ఎక్కడెక్కడి నుంచో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. పైగా క్షత్రియులలో కొన్ని శాఖల వారికి ఈ తల్లి కులదైవం. పరశు రాముడు క్షత్రియులందరినీ హతమారుస్తున్న సమయంలో హింగ్‌లాజ్‌దేవి కొందరు క్షత్రియులను రక్షించిందట. అందుకని వారి వారసులు ఇప్పటికీ ఆ తల్లిని కొలుస్తూ ఉంటారు. హింగ్‌లాజ్‌దేవిని హిందువులు కొలవడం సరే! కానీ ముస్లింలు కూడా ఈ తల్లిని ఆరాధించడం ఓ విశేషం. వారంతా ఈ ఆలయాన్ని 'నానీ కీ మందిర్' అని పిలుస్తారు. ఈ తల్లికి కాషాయపు వస్త్రాలు, అగరొత్తులు అందిస్తారు. స్థానికులలో ఇలాంటి భక్తి ఉండబట్టే... పాకిస్తాన్‌లో ఇతర దేవాలయాలన్నీ కాలగర్భంలో కలిసిపోయినా 'హింగ్‌లాజ్ మాత' ఆలయం మాత్రం ఇంకా చెక్కు చెదరకుండానే ఉంది.

## గుడికి వెళ్లి దేవుడి దర్శనం చేసుకోకపోతే ఏం జరుగుతుందో తెలుసా!

రోజంతా ఏమి చేస్తున్నా, దైవాన్ని ఆశ్రయించి చేయాలి. అన్ని పనులూ ఆయనవే అనే భావంతో చేస్తే ఫలితం లభిస్తుంది. చేసే పనినే సేవగా పరిగణిస్తే ఆ దేవుడి అనుగ్రహానికి అనుకూలమవుతుంది.

ఇందుకు ఉదాహరణగా కింది కథ నిలుస్తుంది దక్షిణ భారతదేశంలో ఒక పంచముడు, శివుడికి డమరుకాలు తయారు చేసేవాడు. ఎంతో కాలంగా తన ఇష్టదైవమైన శివుణ్ణి స్మరిస్తూ తన పనిని తను చేసుకుంటూ ఉండేవాడు. అయినప్పటికీ అతడికి శివదర్శనం కాలేదు. అందుకు అతడు చాలా ఆవేదన చెందేవాడు. ఒకరోజు శివాలయానికి వెళ్ళాడు. అతడు పంచముడు కావడం వల్ల పూజారి ఆలయం లోనికి అనుమతించలేదు. అందువల్ల అతడు ఆలయ ప్రధాన ద్వారం వద్ద నిలబడి శివుణ్ణి ప్రార్థించాడు. అలా ద్వారం ఎదుట నిలబడ వున్న పంచముణ్ణి చూసి పూజారి అతణ్ణి దుడ్డుకఱ్ఱతో కొట్టాడు. అప్పుడు అతడు స్పృహ తప్పి పడిపోయాడు.అతడు అలా స్పృహ



కోల్పోగానే దేవాలయ ప్రధాన ద్వారం మూసు కొనిపోయింది. ఎంత మంది ప్రయత్నించినా ఆ ద్వారాన్ని తెరవలేక పోయారు. అప్పుడు "మీరు నా భక్తుణ్ణి కొట్టి స్పృహ తప్పేలా చేశారు. అందుకే ద్వారం మూతబడింది. అతడిని ఇక్కడకు తీసుకొని రండి" అని శివుని గంభీర వాణి వినిపించింది. పూజారులు ఆ భక్తుణ్ణి ఆలయం దగ్గరకు తీసుకు వచ్చారు. వెంటనే ద్వారాలు వాటంతట అవే తెరుచుకున్నాయి. డమరుకాలు తయారు చేసే ఆ భక్తుడు నటరాజస్వామిని దర్శించాడు. తరువాత ప్రాణాలు విడిచి ఆయనలో ఐక్యమయ్యాడు. కాబట్టి, భగవద్దర్శనానికి కావలసింది మనది ఏ కులమో, ఏ పని చేస్తున్నామో అన్నది ముఖ్యం కాదు. ఉన్నత కులానికి చెందినవాడైనా, నిమ్నజాతికి చెందిన వాడైనా భగవంతునిపై మనస్సు లగ్నం చేసి తన కర్తవ్యాన్ని నిర్వర్తించేవాడే భగవద్దర్శనానికి అర్హుడు. మనం చేస్తున్న పని ఏ భావంతో చేస్తున్నామన్నది ముఖ్యం. పూజ కోసం పూలు తెంపుతాం, భగవంతుని కోసం దండలు కడతాం, జపం చేస్తాం. ఇవన్నీ యాంత్రికంగా చేయడం వల్ల మనకు నిజమైన ఆనందం లభించదు. భగవంతుడు కూడా మెచ్చడు. ఎవరి పనిని వారు చేస్తూ భగవంతుణ్ణి "తండ్రీ! ఎలాంటి జన్మ ప్రసాదించినా సరే, నీ పాదారవిందాల పట్ల భక్తివిశ్వాసాలు కలిగి ఉండేలా చేయి" అని నిత్యం ప్రార్థించాలి. అలా ప్రార్థన చేస్తూ మన స్వధర్మాన్ని నిర్వర్తిస్తేనే ఆ భగవంతుని అనుగ్రహం కూడా లభిస్తుంది.

# గోల్డెన్ టెంపుల్ నిజంగా స్వర్ణ దేవాలయమా!

స్వర్ణ తాపడంతో కప్పబడిన దేవాలయం అందుకే గోల్డెన్ టెంపుల్ అని దీనికి పేరు. గోల్డెన్ టెంపుల్ దేశ విదేశాల్లో ఖ్యాతి గడించిన ముఖ్యమైన దేవాలయం. ఈ స్వర్ణ దేవాలయం చరిత్ర ఏమిటి..? స్వర్ణ దేవాలయం నిజంగా స్వర్ణ దేవాలయమా? తెలుసుకుందాం.

"ఇక్ ఓంకార్ సత్నామ్" ఈ ప్రసిద్ధ సిక్కు ప్రార్థన వినగానే, ముందుగా గుర్తుకు వచ్చేది పవిత్రమైన స్వర్ణ దేవాలయం. భారతదేశంలోని పంజాబ్ నడిబొడ్డున, స్వర్ణకాంతులతో మెరిసే గోల్డెన్ టెంపుల్ అమృత్‌సర్‌లో ఉంది. గోల్డెన్ టెంపుల్, సిక్కు మత ప్రజల యొక్క మతపరమైన పవిత్ర ఆలయం. దాని అందం, ఆధ్యాత్మిక ఆకర్షణ %ూ%ప్రతి సంవత్సరం మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. గోల్డెన్ టెంపుల్ సిక్కుసమాజ విలువలు, సంస్కృతికి సంబంధించిన అంతర్దృష్టిని అందించే మనోహరమైన చరిత్ర, నిర్మాణ శైలిని కలిగి ఉంటుంది. గోల్డెన్ టెంపుల్ గురించి అనేక సిద్ధాంతాలు, కథలు ఉన్నాయి. అవి ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**గోల్డెన్ టెంపుల్ చరిత్ర :**

గోల్డెన్ టెంపుల్ గొప్ప చరిత్ర కలిగిన మతపరమైన ప్రదేశం. 16వ శతాబ్దంలో 1581లో గురు అర్జన్ దేవ్ గోల్డెన్ టెంపుల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ఆలయాన్ని సందర్శించవచ్చు.



ఆలయంలోకి ప్రవేశించే ముందు అహాన్ని పక్కనపెట్టి వినయాన్ని ప్రోత్సహించడానికి అతను నగరం కంటే తక్కువ స్థాయిలో ఉన్న ప్రాంతంలో గురుద్వారాను నిర్మించారు. ఆది గ్రంథాన్ని కూడా అక్కడే ఉంచారు. ఇది గోల్డెన్ టెంపుల్ యొక్క మొదటి వెర్షన్, ఇది మొదట్లో కేవలం ఇటుకలతో తయారు నిర్మించారు. తర్వాత మొఘల్, ఆఫ్ఘన్ ఆక్రమణలకు గురైంది. వారి పాలనలో ఈ దేవాలయం ధ్వంసం అయ్యింది.1800 వ దశకంలో, మహారాజా రంజిత్ సింగ్ సిక్కు సామ్రాజ్యాన్ని స్థాపించాడు. గోల్డెన్ టెంపుల్‌ను పాలరాయి, రాగి రేకులతో పునర్నిర్మించాడు. అప్పట్లోనే గర్భగుడికి బంగారు పూతని ఇచ్చాడు.

**ప్రపంచంలోనే అతిపెద్ద లంగర్ సర్వీస్ :**

గోల్డెన్ టెంపుల్, లేదా హర్మిందర్ సాహిబ్ టెంపుల్, భారతదేశంలో అత్యధికంగా సందర్శించే ప్రార్థనా స్థలాలలో ఒకటి. ఇక్కడ ఆలయంలో రోజుకు 60,000 మందికి లంగర్ లేదా అని పిలిచే ఇక్కడ ఆహారాన్ని అందిస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో లక్ష మందికి పైగా సందర్శకులకు భోజనాన్ని అందిస్తుంది. ఇంకో ప్రత్యేకత ఏంటంటే ఇక్కడ కుల, మత, పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరూ నేలపై కూర్చుండి భోజనం చేస్తారు.

**గోల్డెన్ టెంపుల్ అసలు బంగారు వెర్షన్ కాదు :**

మొదట్లో గోల్డెన్ టెంపుల్ ను పాలరాతితో నిర్మించారు. తర్వాతి కాలంలో బంగారంతో అలంకరించారు. అయితే, ఆలయానికి బంగారం ఒకే సమయంలో పూత పూయ

# అయోధ్య రామయ్య అక్షింతలు ఏం చేయాలి? ఏం చేస్తే ఎలాంటి ఫలితాలుంటాయంటే..!

కనివినీ ఎరుగని అద్భుత ఘట్టం రామ మందిర నిర్మాణంతో సాధ్యమైంది. త్రేతాయుగం ముగిసిన కోటి 60లక్షల ఏళ్ల తరువాత.. కలియుగం ప్రారంభమైన 6వేల ఏళ్ల తరువాత రామ మందిర నిర్మాణం సాధ్యమైంది. ప్రతిష్ట కూడా అత్యంత వైభోగంగా జరిగింది. ఈ పాటికే దేశంలో గ్రామ గ్రామానికి ఆ శ్రీరామ చంద్రుని పవిత్రమైన అక్షింతలు ఇంటింటికీ చేరుకుని ఉంటాయి. అయితే ఈ అక్షింతలు ఏమి చెయ్యాలో చాలామందికి తెలియదు. దేవుడి అక్షింతలు కాబట్టి వాటిని నెత్తిన వేసుకుని దేవుడికి దణ్ణం పెట్టుకోవడమో.. లేక దేవుడి గదిలో ఉంచడమో చేస్తుంటారు. అయితే ఈ అక్షింతలను ఉపయోగించే విధానం గురించి పండితులు వివరించారు. అయోధ్య రాముని పవిత్రమైన అక్షింతలు ప్రతి ఇంటికి



చేరుకుని ఉంటాయి. సాధారణంగా పసుపు అక్షింతలు జ్యోతిష్య శాస్త్ర ప్రకారం పసుపు అక్షింతలు శుక్రగ్రహానికి చిహ్నంగా భావిస్తారు. ఈ అక్షింతలను ఇంట్లో భద్రపరిస్తే లక్ష్మీదేవి ఆ ఇంట కొలువై ఉంటుందట. అయోధ్య రామ అక్షింతలను ఎర్రని వస్త్రంలో కట్టి దేవుడి గదిలో భద్రపరచాలి. ఇలా చేస్తే లక్ష్మీ దేవి ఇంటికి వచ్చే మార్గం తెరచుకుంటుంది. అంతే కాదు ఈ అక్షింతలు ఇంట్లో ఉన్నంత కాలం ఇంట్లో ఏ అడ్డంకులు ఉండవని చెబుతున్నారు.

**శ్రీరామ అక్షింతలు ఎప్పుడు ఎలా ఉపయోగించొచ్చంటే..** శ్రీ రామ అక్షింతలను శుభకార్యాలలో ఉపయోగించవచ్చు. ఇలా ఉపయోగిస్తే ఆ శుభకార్యం విజయవంతమవడమే కాకుండా ఇంటిల్లిపాదికీ మేలు చేస్తుంది. ఈ అక్షింతలను నైవేద్యంగా తయారుచేసి ఇంటిల్లిపాది తినవచ్చు.ఇక ఇంట్లో ఐశ్వర్యం, సంతోషం ఉండాలన్నా, ఇంట్లో ఇబ్బందులన్నీ తొలగిపోవాలన్నా ఈ అక్షింత లను ఎర్రని వస్త్రంలో భద్రపరచి ఇంట్లో జాగ్రత్తగా ఉంచాలి. ఈ అక్షింతలను పర్సుల్లో కూడా ఉంచుకోవచ్చట. దీనివల్ల డబ్బుకు ఎలాంటి కొరత ఉండదని కొందరు చెబుతున్నారు.

# పంచరంగ క్షేత్రాల గురించి విన్నారా!

జలం ఏ పాత్రలోకి ఒంపితే, ఆ రూపాన్ని పొందుతుంది. భగవంతుడు కూడా అంతే! భక్తులు ఏ రూపంలో ఆయనను కొలుచుకోవాలనుకుంటే.... ఆ రూపంలోకి ఇమిడి పోతాడు. అలా ఆదిశేషుని మీద శయనించే విష్ణుమూర్తిని, రంగనాథస్వామిగా కొల్చుకోవడం కద్దు. దక్షిణాదిన ఈ రంగనాథ స్వామి ఆలయాలు చాలానే కనిపిస్తాయి. వాటిలో పంచరంగ క్షేత్రాల గురించి చెప్పుకోవాల్సిందే. కావేరీ తీరాన వెలసిన ఈ పంచరంగ క్షేత్రాలు తమిళ, కన్నడ ప్రజలకు చాలా ప్రత్యేకం. ఆ పంచరంగ క్షేత్రాల వివరాలు ఇవి

**శ్రీరంగపట్నం :** ఈ పేరు వినగానే మనకు టిప్పు సుల్తాన్ కథలే గుర్తుకువస్తాయి. టిప్పు రాజ్యానికి రాజధానిగా సాగిన ఈ పట్నానికి ఆ పేరే అందులోని రంగనాథుని ఆలయం మీదుగా వచ్చింది. ఇక్కడి శ్రీదేవి, భూదేవి సహిత రంగనాథుని ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. పశ్చిమ గాంగేయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి టిప్పు సుల్తాన్ సహా కర్ణాటక ప్రాంతాన్ని ఏలిన రాజులంతా ఈ స్వామి అనుగ్రహం కోసం ప్రార్థించినవారే!

**తిరుప్పునగర్ :** తమిళనాడులోని తిరుచిరాపల్లికి సమీపంలో ఉందీ గ్రామం. ఇందులోని స్వామి పేరు 'అప్పకుడతాన్ పెరుమాళ్'. ఇక్కడ ఉభమన్యు అనే రాజుకి విష్ణుమూర్తి ఒక మునివాని రూపంలో దర్శనమిచ్చాడట. ఆయనకు ఎంత ఆహారాన్ని అందించినా ఆకలి తీరలేదట.



చివరికి పరాశర మహర్షి సూచనతో భక్తితో అప్పాలని అందించినప్పుడే తృప్తి లభించిందట. అప్పటి నుంచి ఈ స్వామికి అప్పకుడతాన్ స్వామి అని పేరు. పంచరంగ క్షేత్రాలలోనే కాకుండా వైష్ణవుల 108 దివ్యదేశాలలో ఒకటిగా కూడా ఈ ఆలయాన్ని ఎంచుతారు.

**కుంబకోణం :** ఒకప్పుడు హేమ రుషి అనే ఆయన సాక్షాత్తు లక్ష్మీదేవి తన కుమార్తెగా జన్మించాలని తపస్సుని ఆచరించాడట. దాంతో లక్ష్మీదేవి ఒక తటాకంలోని కలువల నుంచి ఉద్భవించింది. అలా అవతరించిన లక్ష్మీదేవిని కోమలవల్లి అన్న పేరుతో కొలుచుకున్నారు. లక్ష్మీదేవి చెంత ఆ విష్ణుమూర్తి కూడా ఉండాల్సిందే కదా! ఆయన కూడా భువికి అవతరించాడు. ఇలా అవతరించిన స్వామిని అరవముదన్ లేదా సారంగపాణి అని పిల్చుకుంటారు.

**మయిలదుతురై :** చంద్రుని తపస్సుకి మెచ్చి ఆ విష్ణుమూర్తి అవతరించిన చోటు ఇది. పరాకల్ అనే ఆళ్వారుని భక్తికి మెచ్చి స్వామివారు ఇక్కడే స్థిరపడిపోయారట. అలా చూసుకున్నా ఈ ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉన్నట్లు తోస్తుంది. ఇక్కడి స్వామి పేరు 'పరిమళ పెరుమాళ్'. వైష్ణవుల 108 దివ్యదేశాలలో ఒకటైన ఈ ఆలయానికి మరో విశిష్టత కూడా ఉంది. ఈ స్వామివారి అనుగ్రహంతోనే నాదస్వరం ఒక సంగీత వాయిద్యంగా రూపుదిద్దుకుందని చెబుతారు.

**శ్రీరంగం :** పంచరంగ క్షేత్రాలలో శ్రీరంగాన్ని ఆద్యరంగం (చివరి క్షేత్రం)గా పిలుస్తారు. కానీ అన్నింటిలోకీ ప్రముఖమైనది ఈ ఆలయమే! విష్ణుమూర్తి చేతిలో ఉన్న శంఖురూపంలా తోచే ఒక చిన్న ద్వీపం మీద ఈ ఆలయం నిర్మితమైంది. ఇక్కడి మూలవిరాట్టుని సాక్షాత్తు విభీషణుడు ప్రతిష్టించినట్లు చెప్పుకొంటారు. విష్ణుభక్తిలో శ్రీరంగానికి ఉన్న ప్రత్యేకత ఎంత చెప్పుకున్నా తక్కువే! గోదాదేవి విష్ణుమూర్తిని వివాహం చేసుకున్నది ఇక్కడే! ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని నిర్మించడానికే 300 ఏళ్లకు పైగా సమయం పట్టిందని చెబుతారు. ప్రపంచంలోనే అతి ఎత్తైన గోపురంగా ప్రసిద్ధకెక్కిన ఈ ఆలయాన్ని దర్శించకుంటే సర్వశుభాలూ జరుగుతాయని నమ్మకం.

ఇవీ పంచరంగ క్షేత్రాల విశేషం. కొన్ని జాబితాలలో ఇందులోని కుంబకోణం బదులు వటనగరంలోని రంగనాథ పెరుమాళ్ ఆలయాన్ని పేర్కొంటూ ఉంటారు.

# షిర్డీ సాయి ఆలయంలోని ఈ ప్రత్యేకతల గురించి మీకు తెలుసా!

మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా మందిరం అత్యంత పవిత్రమైన, అద్భుత సన్నిధి. గురువారం నాడు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఇక్కడికి తరలివస్తారు. షిర్డీ సాయిబాబా మందిరం ప్రత్యేకతలు ఏంటో తెలుసా..? షిర్డీ సాయి మందిరంలో నేటికీ జరిగే అద్భుతాల గురించి తెలుసుకుందాం.

సాయిబాబా శిరిధాం ఏ గుర్తింపుపైనా ఆధారపడలేదు. బాధలు, కష్టాలతో అలసిపోయిన భక్తులు సాయిబాబా సన్నిధానాన్ని దర్శించుకోవడం ద్వారా జీవితంలో సుఖ సంతోషాలు పొందుతారు. షిర్డీలో ఉన్న సాయిబాబాను దర్శిస్తే సకల బాధలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. అందుకే బాబా దర్శనం కోసం ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు షిర్డీ ధామ్‌కు వస్తుంటారు. సాయిబాబా తన జీవితమంతా ఫకీరుగా సామాజిక సంక్షేమం కోసం వెచ్చించారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే బాబా బాధపడేవారు. ప్రస్తుత భౌతిక ప్రపంచంలో సాయిబాబా నుమనం చూడలేకపోయినా, ఆయన అద్భుతం ఇప్పటికీ షిర్డీ ధామ్‌లో ఉంది. సాయిబాబా భక్తులు ఆయనను దైవ స్వరూపంగా పూజిస్తారు. సాయిబాబాను హిందువు అని కొందరు, ముస్లిం అని కొందరు అంటారు. అన్ని మతాల వారికి సాయిబాబాపై విశ్వాసం ఉండడానికి ఇది ఒక కారణం. అతని పుట్టుక గురించి ఇప్పటివరకు మనకు ఖచ్చితమైన సమాచారం తెలియదు. కానీ అతను మహారాష్ట్రలోని షిర్డీ గ్రామంలో జన్మించాడని చెబుతారు. నేటికీ లక్షలాది మంది భక్తులు ఈ పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. ఇక్కడి ప్రత్యేకత గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**1. షిర్డీ పవిత్ర ధూపం :**

నేటికీ షిర్డీ ధామ్‌లో సాయి బాబా ధూపం కొన సాగుతూనే ఉంది. ఒక వ్యక్తి ఏదైనా సమస్యతో బాధ పడుతున్నట్లయితే, సాయి బాబా అతనికి ఈ ధూపం యొక్క పొగను ఇచ్చి, అతను దానిని తొలగిస్తాడని నమ్ముతారు. అందుకే సాయిబాబా ధుపానిని చాలా పవిత్రంగా భావిస్తారు. 1858లో బాబా షిరిడీకి వచ్చినప్పుడు, ద్వారక మాయిలోని ఒక మసీదులో నివసించేవారు. ఆ సందర్భంగా రోజూ ధూపం వేసేవారు. అప్పటి నుంచి ఇక్కడ రోజూ ధూమసేవ జరుగుతోంది.

**2. అద్భుతమైన వేపచెట్టు :**

సాయిబాబా షిర్డీధామ్‌లో అద్భుతమైన వేపచెట్టు ఉంది. సాయిబాబా ఈ చెట్టుకింద కూర్చోనే కాలం గడిపేవారు. ఈ వేప తీపిగా ఉండడానికి బాబా అద్భుతమే కారణం. షిర్డీకి చేరుకున్న భక్తులు ఈ చెట్టు ఆకులను పొందేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. కానీ, ఇప్పుడు ఈ చెట్టుకు ఎవరూ హాని తలపెట్టకుండా రక్షణ కంచె ఏర్పాటు చేశారు.

**3. అందరికీ దేవుడు ఒక్కడే :**

సాయిబాబా షిర్డీ ధామ్ అద్భుతాలకు ప్రసిద్ధి



చెందింది, కానీ ఈ ఆలయం ప్రపంచంలోని అత్యంత ధనిక దేవాలయాలలో ఒకటి. ఆలయ ప్రధాన హాలులో సాయిబాబా సమాధిని నిర్మించారు. సాయిబాబా నిష్క్రమణ తర్వాత ఆయన పార్థివదేహాన్ని ఈ ప్రదేశంలో ఖననం చేసినట్లు చెబుతారు. బాబా సమాధిని దర్శించిన ప్రతి భక్తుడు తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని పొందుతాడు. సాయిబాబా పల్లకిని గురువారం శారది నాడు బయటకు తీస్తారు. ఇందులో పాల్గొనేవారు ప్రతి పనిలో విజయం సాధిస్తారు. ఏ భక్తుడైనా తన కోరికతో సాయి బాబా ఆస్థానానికి చేరుకుంటే తప్పకుండా అతని కోరిక నెరవేరుతుందని అతని జీవితం ఆనందంతో నిండిపోతుందని నమ్ముతారు. బాబా హారతి సాయిధామ్‌లో రోజుకు 5 సార్లు నిర్వహిస్తారు, అవి భూపాలి, కాకడ, మధ్యాహ్న ఆరతి, ధూప హారతి మొదలైనవి. గురువారం సాయిబాబా దర్శనానికి ప్రాముఖ్యత ఉంది.

# శ్రీవిల్లిపుత్తూర్ ఆలయం వెనుక కథనం తెలుసా!

శ్రీవిల్లిపుత్తూర్ చాలా మందికి తెలిసిన పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వెనుక చాలా ఆసక్తికరమైన కథనం ఉంది. పూర్వం మార్కండేయ మహర్షి, భృగు మహర్షి ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునేవారు. వారు తపస్సు చేసుకోవడానికి సిద్ధమైన ప్రతిసారి కాలనేమి అనే రాక్షసుడు వారి తపస్సుకు భంగం కలిగిస్తుండేవాడు. దీంతో వారు శ్రీమన్నారాయణుడుని శరణు వేడారు. శ్రీమన్నారాయణుడు వారి మొర ఆలకించి కాలనేమి అనే రాక్షసుడిని అంతమొందించాడు. తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేతంగా మర్రిచెట్టు వద్ద వటపత్రశాయిగా వెలశాడు. శ్రీమన్నారాయణుడు పటపత్రశాయిగా వెలసిన ఆ ప్రాంతానికి మల్లి అనే రాణి ఉండేది. ఆమెకు ఇద్దరు కుమారులు. వారి పేర్లు విల్లి, పుట్టన్.




వారు అడవిలో వెళుతుండగా పులి కంట బడతారు. పులి వారిని వెంటాడుతుండగా శ్రీమన్నారాయనుడు వారిద్దరిని పులి బారి నుండి కాపాడతాడు. ఆ తరువాత అదే ప్రాంతంలో తనకు గుడి కట్టమని విల్లి, పుట్టన్ కు కలలో కనిపించి చెప్పాడట. దీంతో వారిద్దరూ ఆలయాన్ని నిర్మించగా.. వారిద్దరి పేరు మీదనే ఆ ప్రాంతానికి శ్రీవిల్లిపుత్తూరు అనే పేరు వచ్చినట్టు చెబుతారు. శ్రీవిల్లిపుత్తూరు ఆలయ నిర్మాణం జరిగిన కొంత కాలం తరువాత విష్ణుచిత్తుడు అనే విష్ణుభక్తుడికి తులసివనంలో ఒక పాప దొరుకుతుంది. ఆమె సాక్షాత్తూ భూదేవి స్వరూపమని తెలిస్తుంది. విష్ణుచిత్తుడు ప్రతి రోజూ తులసి మాలను శ్రీమన్నారాయణుడికి సమర్పించేవాడు. అయితే గోదాదేవి మాత్రం తులసి మాలను మొదట తను ధరించి తరువాత స్వామి వారికి

# ఒకప్పుడు హాకీ, జావెలిన్ ప్లేయర్ కట్ చేస్తే వరల్డ్ కప్‌లో ఫినిషర్



మహిళల వన్డే ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. అదిరే ఆటతో వరుసగా ప్రత్యర్థులకు చెక్ పెడుతూ తొలి ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకునే దిశగా దూసుకెళ్తోంది. ఒత్తిడిలోనూ అద్భుత విజయాలు సాధిస్తున్న సఫారీ టీమ్‌కు కొండంత బలం మాత్రమే ఒకేఒ క్కరు. ఆమే ఆల్‌రౌండర్ నడికెనే డీక్లెర్క్ . విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగు తూ.. అలవోకగా సిక్సర్లు బాదేస్తూ.. ఒంటిచేత్తో జట్టుకు భారీ స్కోర్లు అం దిస్తోందీ ఫినిషర్. టీనేజ్‌లో హాకీ, జావెలిన్ త్రోలో రాణించిన డీక్లెర్క్.. క్రికెట్‌లోనూ వండర్ గర్ల్ అనిపించుకుంటోంది. భారత్‌పై మెరుపు హాఫ్ సెంచరీతో మొదలైన ఆమె పరుగుల ప్రవాహం.. పాక్‌పై సుడిగాలి ఇన్నింగ్స్ వరకూ నిరాటంకంగా కొనసాగుతుండడం విశేషం.జాతీయ జట్టుకు ఎంపికవ్వడమే గొప్ప అనుకుంటే.. అంతర్జాతీయ వేదికల్లో దేశా న్ని గెలిపించడం మహోన్నతమైన విషయం. ప్రస్తుతం వన్డే ప్రపంచ కప్ లో నడినే డీక్లెర్క్ తమదేశ ప్రజలు గర్వపడేలా ఆడుతోంది. ఒకప్పుడు హాకీ, జావెలిన్ త్రో ఆటల్లో రాణించిన.. తను క్రికెట్ వైపు మళ్లింది. 2017లో భారత జట్టుపైనే అరంగేట్రం చేసిన డీక్లెర్క్ బలం ఆమె పవర్ హిట్టింగ్. అలవోకగా సిక్సర్లు బాదడం.. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా పరుగులు సాధించడం ఈ యంగ్‌స్టర్ ప్రత్యేకత. మూడేళ్ల తర్వాత టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన తను.. 2023లో పాకిస్థాన్‌పై సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకుంది. బిగ్‌బాష్ లీగ్, ది హండ్రెడ్, డబ్ల్యూపీఎల్.. వంటి ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ దుమ్మురేపుతున్న డీక్లెర్క్.. పదమూడో సీజన్ మహిళల వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికా ట్రంప్ కార్డ్‌గా మారింది.నమ్మశక్యంకాని ఇన్నింగ్స్‌టెయిలెండర్‌గా క్రీజులోకి వస్తున్న డీక్లెర్క్.. వీరకొట్టుడుతో మేటి బౌలర్లను సైతం హడలెత్తిస్తోంది. విశాఖపట్టణంలో భారత బౌలర్ల విజృంభణతో ఓటమి అంచున నిలిచిన జట్టును ఒంటిచేత్తో గెలిపించిందీ పవర్ హిట్టర్. ప్రధాన పేసర్ అయిన క్రాంతి గౌడ్ ఓవర్లో సిక్సర్లతో చెలరేగిన ఈ చిచ్చరపిడుగు.. నమ్మశక్యంకాని ఇన్నింగ్స్(84 నాటౌట్ : 54 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్ల)తో టీమిండియాకు షాకిచ్చింది.తన విధ్వంసాన్ని ఆ ఒక్క మ్యాచ్‌కే పరిమితం చేయకుండా.. బంగ్లాదేశ్‌పైనా గర్జించిందీ బ్యాటర్. 233 పరుగుల ఛేదనలో 198కి ఏడు వికెట్లు పడిన వేళ క్రీజులోకి వచ్చిన డీక్లెర్క్.. తన మార్క్ ఆటతో మ్యాచ్‌ను దక్షిణాఫ్రికావైపు తిప్పింది. బంగ్లా బౌలర్లను వణికిస్తూ.. నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో రెచ్చిపోయిన ఈ యువ సంచలనం సఫారీలకు మూడు వికెట్ల విజయాన్ని కట్టబెట్టింది. శ్రీలంకతో మ్యాచ్‌లో కెప్టెన్ లారా వొల్వార్ట్, తంజిమ్ బ్రిట్స్‌లు హాఫ్ సెంచరీతో గెలిపించగా దక్షిణాఫ్రికాకు సెమీస్ బెర్తు దక్కింది. ఆ మ్యాచ్‌లో బ్యాటింగ్ ఛాన్స్ రాకపోయినా.. పాకిస్థాన్‌పై తన ప్రతాపం చూపించింది డీక్లెర్క్.వరుసగా రెండు వికెట్లు పడడంతో దక్షిణాఫ్రికా 280కే పరిమితం అవుతుందనిపించింది. కానీ, ప్రపంచ కప్‌లో ఫినిషర్‌గా రాణిస్తున్న నడినే డీక్లెర్క్ (41: 16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) వస్తూ వస్తూనే పాక్ బౌలర్లకు చుక్కలు చూపెట్టింది. ఫాతిమా సనా వేసిన 39వ ఓవర్లో 6, 4, 6, 6తో 25 పరుగులు పిండుకొన్న డీక్లెర్క్ స్కోర్ మూడొందలు దాటించింది. చివరి ఓవర్ తొలి బంతిని బౌండరీకి పంపిన ఈ చిచ్చరపిడుగు.. మరో షాట్‌కు యత్నించి పర్వేజ్ చేతికి దొరికింది. మరినే సిక్సర్ సంధించగా 9 వికెట్ల నష్టానికి దక్షిణాఫ్రికా 312 పరుగులు చేసింది. తనదైన మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు కొండంత స్కోర్‌ను అందించింది డీక్లెర్క్. ఇదే తరహాలో తను సెమీస్‌లో.. ఆపై ఫైనల్లోనూ దంచేసిందంటే దక్షిణాఫ్రికా ఈసారి ఛాంపియన్‌గా నిలిచినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు.


# ట్రోఫీ సంగతేంది నఖ్వీకి మెయిల్ పంపిన బీసీసీఐ




ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తుచేసి విజేతగా నిలిచిన భారత జట్టుకు ట్రోఫీ అందజేత విషయంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా ఉన్న మోహ్సిన్ నఖ్వీ వ్యవహరిస్తున్న తీరుపై బీసీసీఐ మరోసారి తీవ్రంగా స్పందించింది. ట్రోఫీని అందజేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఇప్పటికే హెచ్చరించిన బీసీసీఐ.. తాజా గా ఇదే విషయమై నఖ్వీకి అధికారిక ఈ-మెయిల్ కూడా పంపించింది. ట్రోఫీని అప్పగించాలని లేదంటే ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరి ంచినట్టు బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఓ టీవీ చానెల్‌తో మాట్లాడుతూ తెలిపారు. ట్రోఫీ అందజేత విషయంలో తాము దశలవారీగా ముందుకెళు తున్నామని ఆయన అన్నారు. నఖ్వీ స్పందన కోసం ఎదురుచూ స్తున్నామని. ఒకవేళ ఆయన తన పద్ధతిని మార్చుకోకుంటే ఐసీసీకీ అధికారికంగా ఈ-మెయిల్ ద్వారా విషయాన్ని తెలియ జేస్తామని అన్నారు. వచ్చే నెలలో జరగాల్సి ఉన్న ఐసీసీ మీటింగ్‌లోనూ దీనిని లేవనెత్తుతామని చెప్పారు.బీసీసీఐ ఈ-మెయిల్‌ను ఏసీసీ ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. 'గతవారం బీసీసీఐ సెక్రటరీ, బీసీసీఐ ఏసీసీ ప్రతినిధి రాజీవ్ శుక్లాతో పాటు శ్రీలంక, అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డుల ప్రతినిధులు భారత్‌కు ట్రోఫీని అందజేయాలని నఖ్వీకి మెయిల్ చేశారు' అని తెలిపాడు. అయితే ఈ విషయంలో నఖ్వీ మాత్రం మొండిపట్టును వీడటం లేదు. బీసీసీఐ నుంచి ప్రతినిధి ఎవరైనా వచ్చి తన చేతులమీదుగా ట్రోఫీని తీసుకుపోవాలని ఇప్పటికే చెప్పిన ఆయన.. అదే స్టాండ్‌ను కొనసా గిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలో ఉంది.

# విరాట్, రోహిత్ వైఫల్యంపై మౌనం వీడిన బ్యాటింగ్ కోచ్






పెర్త్ వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ విఫలమయ్యారు. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ఈ విషయంపై ఓ కీలక ప్రకటన చేశారు. విరాట్, రోహిత్ బ్యాటింగ్ ప్రాక్టీస్‌లో జోక్యం చేసుకోవడం సరైనది కాదని ఆయన అన్నారు. కోటక్ ప్రకారం వారిద్దరి విషయంలో జోక్యం చేసుకోకూడదు. పెర్త్‌లో విరాట్, రోహిత్ విఫలమైనప్పటికీ, వారు లయలో లేరని దీని అర్థం కాదని బ్యాటింగ్ కోచ్ అన్నారు. తొలి వన్డేలో టీమిండియా ఓటమికి వాతావరణం ప్రధాన కారణమని కోటక్ పేర్కొన్నాడు. అతని ప్రకారం, ఆట తరచుగా నిలిచిపోవడం వల్ల బ్యాటర్స్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.విరాట్-రోహిత్‌పై సితాన్షు కోటక్ కీలక ప్రకటన.అడిలైడ్‌లో సితాన్షు కోటక్ విలేకరుల సమావేశం నిర్వహించి, రోహిత్, కోహ్లీల ఫామ్ క్షీణించే సంకేతాలను చూపిస్తుందా అని అడిగారు. దీనికి సమాధానం ఇస్తూ, "నేను అలా అనుకోను. వారు ఐపీఎల్ ఆడారు. వారిద్దరి ప్రాక్టీస్ అద్భుతంగా ఉంది. వాతావరణం కొన్ని సమస్యలను కలిగించిందని నేను భావిస్తున్నాను. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే, వారు కూడా ఇలాంటి పరిస్థితిలో ఉండేవారు. నాలుగు లేదా ఐదు అంతరాయాలు ఎదురైనప్పుడు, ప్రతి రెండు ఓవర్లకు లోపలికి, బయటికి వెళుతున్నప్పుడు, అది సులభం కాదు" అంటూ చెప్పుకొచ్చాడు. విరాట్, రోహిత్‌లకు బ్యాటింగ్ కోచ్ నుంచి మార్గదర్శకత్వం అవసరమా అని సితాన్షు కోటక్‌ను అడిగారు. తప్పనిసరిగా తప్ప కనీస జోక్యం ఉండాలని తాను నమ్ముతున్నానని కోటక్ తెలిపారు.మంచి లయలో విరాట్-రోహిత్రోహిత్, విరాట్ ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారని, నెట్స్‌లో బాగా బ్యాటింగ్ చేశారని బ్యాటింగ్ కోచ్ తెలిపాడు. మంగళవారం అడిలైడ్‌లో టీం ఇండియా తీవ్రంగా ప్రాక్టీస్ చేసింది. రోహిత్, విరాట్ మంచి ఫామ్‌లో కనిపించారు. రోహిత్, విరాట్ నెట్స్‌లో ఒక గంట పాటు బ్యాటింగ్ చేశారు. పెర్త్ వన్డేలో, విరాట్ కోహ్లీ ఖాతా తెరవలేకపోయాడు. రోహిత్ శర్మ కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పుడు అడిలైడ్‌లో విరాట్, రోహిత్ ఎలా రాణిస్తారో చూడాలి. అడిలైడ్‌లో రెండో వన్డే గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా గెలవకపోతే, సిరీస్ కోల్పోతుంది.

# తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు ఇలాగే కొనసాగితే కొన్ని రోజుల్లేనే




ఈ నెలలో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి పెరిగి, ఇప్పుడు తగ్గడం ప్రారంభించాయి. ఈ వారం చివర్లో అంచనా వేయబడిన కీలకమైన ద్రవ్యోల్బణ డేటాకు ముందే పెట్టుబడిదారులు లాభాలను బుక్ చేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇది ఫెడరల్ రిజర్వ్ తదుపరి వడ్డీ రేటు నిర్ణయంపై ఆధారాలను అందిస్తుంది. బుధవారం ఉదయం 7:45 గంటల నాటికి డేటా ప్రకారం డిసెంబర్ డెలివరీ ట్రేడింగ్ కోసం 10 గ్రాముల బంగారు ఫ్యూచర్లు రూ.1,28,000గా ఉన్నాయి, ఇది మునుపటి ముగింపు కంటే రూ.271 లేదా 0.21 శాతం తగ్గింది. వెండి ధరలు కూడా తగ్గాయి, కిలోకు రూ.1,50,000గా ట్రేడవుతున్నాయి. నిన్నటికంటే రూ.327 లేదా 0.22 శాతం తగ్గుదల. గత కొన్ని వారాలుగా బులియన్ ధరలు బాగా పెరిగిన తర్వాత ఇది జరిగింది, సోమవారం బంగారం ఔన్సుకు 4,381.21 డాలర్ల వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని తాకింది. అయితే అప్పటి నుండి 5 శాతానికి పైగా తగ్గింది.గ్లోబల్ మార్కెట్ అప్‌డేట్‌గ్లోబల్ మార్కెట్లలోతెల్లవారుజామున 1:15 నాటికి స్పాట్ గోల్డ్ ఔన్సుకు 4,113.54 డాలర్ల వద్ద ట్రేడవుతోంది, డిసెంబర్ డెలివరీకి సంబంధించిన %ఖు% గోల్డ్ ఫ్యూచర్స్ 0.5 శాతం పెరిగి ఔన్సుకు 4,129.80 డాలర్ల వద్ద ఉంది. స్పాట్ సిల్వర్ 0.9 శాతం తగ్గి ఔన్సుకు 48.29 డాలర్లకు చేరుకుంది, ప్లాటినం 1.1 శాతం తగ్గి 1,534.44 డాలర్లకు చేరుకుంది, పల్లాడియం ఔన్సుకు 1,406.76 డాలర్ల వద్ద పెద్దగా మారలేదు. కేంద్ర బ్యాంకుల నుండి బలమైన డిమాండ్, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రధాన కేంద్ర బ్యాంకులు రేటు తగ్గింపుల అంచనాలు పెరగడం వల్ల ఈ సంవత్సరం బంగారం ధరలు దాదాపు 56 శాతం పెరిగాయి. అయితే తాజా పుల్‌బ్యాక్ వ్యాపారులు ఇప్పుడు స్థూల ఆర్థిక సంకేతాలపై, ముఖ్యంగా ద్రవ్యోల్బణం, ద్రవ్య విధాన నవీకరణలపై దృష్టి సారించారని సూచిస్తుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి, ఆయన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో వచ్చే వారం దక్షిణ కొరియాలో జరిగే సమావేశంలో న్యాయమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆయన ప్రకటన ప్రపంచ వాణిజ్య ఆందోళనలను తగ్గించింది. ప్రస్తుతం పెట్టుబడిదారులు సెప్టెంబర్ నెలకు సంబంధించిన కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా కోసం ఎదురు చూస్తున్నారు, అయితే ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఈ డేటా ఆలస్యం అయింది. ఈ డేటా ద్రవ్యోల్బణ ధోరణులపై మరింత స్పష్టతను అందిస్తుంది, వడ్డీ రేటు కోతలపై ఫెడరల్ రిజర్వ్ వైఖరిని ప్రభావితం చేయవచ్చు

# మహిళల కోసం ఇంట్లో ఉండి నెలకు రూ.30 వేలు సంపాదించుకోవచ్చు



ఇంటి పనులన్నీ చేసుకుంటూ.. ఒక కుటుంబ బాధ్యతను మొత్తం తన భుజాలపై వేసుకొని మోసే చాలా మంది మహిళలకు తమకంటూ ఆర్థిక స్వతంత్రం ఉండాలని కోరుకుంటారు. అందుకోసం ఇంటి దగ్గర ఏదైనా మంచి చిన్నపాటి వ్యాపారం చేసుకోవాలని అనుకుంటారు. సిటీలో అంటే ఏదో ఒక చిన్న బిజినెస్ లాంటిది పెట్టుకోవచ్చు. బట్.. పల్లెటూర్లలో ఉండే మహిళలకు అన్ని ఆప్షన్స్ ఉండవు. కానీ, ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ బాగా పెరిగిపోయింది. మహిళలు రెడీ అవ్వడంలో సిటీ వారికి, ఊర్లో ఉండేవారికి పెద్దగా తేడా ఏం ఉండటం లేదు. ఇప్పుడు ఇదే ధోరణిని బిజినెస్ ఐడియాగా మార్చుకోవచ్చు.అదే ఫ్యాన్సీ షాప్. ఊర్లోనే ఇంట్లోనే ఒక పక్కకు మంచిగా ఫ్యాన్సీ ఐటమ్స్ అన్ని పెట్టేసుకొని.. ఇంట్లో పనులన్నీ ముగించుకొని ఆ వ్యాపారం చేయవచ్చు. లేదా ఇంటి పనుల్లో ఉండగా ఎవరైనా కస్టమర్స్ వస్తే కాసేపు పని ఆపి అయినా కూడా వ్యాపారం చేయవచ్చు. ప్రస్తుతం అంతా ఏ చిన్న కార్యక్రమం ఉన్నా ఫంక్షన్ అయినా అందంగా రెడీ అవ్వాలని అనుకుంటున్నారు. అందుకోసం ఫ్యాన్సీ ఐటమ్స్‌పై ఎక్కువ ఆధారపడుతున్నారు. బంగారు నగలు ఉన్నా కూడా ప్రతిసారీ అవే ధరించడానికి ఇష్టపడటం లేదు. డ్రెస్ కలర్‌కు మ్యాచ్ అయ్యేలా నెక్లెస్, గాజులు, ఇయర్ రింగ్స్ ఇలా ప్రతి ఒక్కటి కొత్తది తీసుకోవాలని అనుకుంటున్నారు. ధర తక్కువ పైగా కొత్త లుక్ ఇస్తున్నాయి కాబట్టి ఫ్యాన్సీ ఐటమ్స్‌కు మంచి డిమాండ్ ఉంది.అందుకే ఈ బిజినెస్‌ను మహిళలు ఇంట్లోనే స్టార్ట్ చేయవచ్చు. జస్ట్ రూ.10 నుంచి రూ.20 వేల పెట్టుబడితో సరుకు తెప్పించుకొని.. తమ చుట్టు పక్కల వారికి, వారి ద్వారా ఊరంతా తెలిసేలా చేసుకొని మంచి ఆదాయం పొందవచ్చు. దీని కోసం పెద్దగా స్కిల్స్ కూడా ఏం అవసరం లేదు. కస్టమర్స్‌ను ఆకట్టుకునేలా.. ఈ వస్తువు మీకు బాగా నప్పుతుందని నాలుగు మాటలు చెప్పడం వస్తే చాలు. ఒకటి కొనేందుకు వచ్చిన వారితో నాలుగు రకాల వస్తువుల కొనిపించవచ్చు. పైగా ఇందులో మార్జిన్స్ భారీగా ఉంటాయి. రూ.2 వస్తువును రూ.10, రూ.20 లకు కూడా అమ్మొచ్చు. మరి ఇంకెందుకు ఆలస్యం బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటే.. ఈ బిజినెస్ మొదలుపెట్టేయండి.

# మంచి శుభవార్త చెప్పిన (ఆర్‌బిఐ) మనమంతా సేఫ్




ప్రపంచ మాంద్యం ఆందోళనలు, పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల మధ్య, భారత ఆర్థిక వ్యవస్థ మరోసారి తన బలాన్ని ప్రదర్శించింది. ఆర్‌బిఐ స్టేట్ ఆఫ్ ది ఎకానమీ నివేదికలో ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారతదేశ ఆర్థిక వృద్ధి బలంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. అతిపెద్ద ఉపశమనం ఏమిటంటే ద్రవ్యోల్బణం తగ్గింది, ఇది ప్రభుత్వానికి, ఆర్‌బిఐకి వృద్ధిపై దృష్టి పెట్టడానికి గణనీయమైన అవకాశాన్ని ఇచ్చింది. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు పడుతున్న సమయంలో, ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు మరోసారి తలెత్తుతున్న సమయంలో ఈ నివేదిక వచ్చింది.గ్రామాల నుండి నగరాలకు. నివేదికలో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే భారతదేశ ఆర్థిక బలానికి పునాది దాని దేశీయ మార్కెట్‌లోనే ఉంది. అధిక-ఫ్రీక్వెన్సీ సూచికలు పట్టణ డిమాండ్ పునరుద్ధ రించబడిందని సూచిస్తున్నాయని, గ్రామీణ భారతదేశంలో డిమాండ్ బలంగా ఉందని నివేదిక పేర్కొంది. ఈ క్రెడిట్‌లో గణనీయమైన భాగం వ్యవసాయ రంగానికి వెళుతుంది, ఇది దాని వృద్ధి వేగాన్ని కొనసాగించింది. ఈ సంవత్సరం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం, అధిక ఖరీఫ్ విత్తనాలు వ్యవసాయానికి గణనీయంగా మద్దతు ఇచ్చాయి. ఇంకా రికార్డు స్థాయిలో జలాశయ స్థాయిలు, తగినంత నేల తేమ రాబోయే రబీ సీజన్‌కు శుభసూచకంగా ఉన్నాయి.రైతులే కాదు, వ్యాపార విశ్వాసం కూడా ఆకాశాన్ని అంటుతోంది. తయారీ, సేవలు రెండింటిలోనూ వ్యాపార విశ్వాసం ఆరు నెలల్లో అత్యధిక స్థాయికి చేరుకుంది. భవిష్యత్తులో కంపెనీలు మెరుగైన వ్యాపార అవకాశాలను ఆశిస్తున్నాయని ఇది సూచిస్తుంది. రాబోయే పండుగ సీజన్ నుండి డిమాండ్,రేటు కోతలు ఉత్పత్తిని మరింత పెంచుతాయని, సాధారణ ప్రజలకు వస్తువులను మరింత సరసమైనవిగా చేస్తాయని, డిమాండ్ చక్రాన్ని మరింత వేగవంతం చేస్తాయనివిశ్వసిస్తోంది.కనిష్ట స్థాయికి ద్రవ్యోల్బణంఈ నివేదికలోని అతి పెద్ద శుభవార్త ఏంటంటే.. ద్రవ్యోల్బణం తగ్గడం. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు లో గణనీయమైన తగ్గుదల ఉందని నివేదించింది. ఇది జూన్ 2017 తర్వాత అత్యల్ప స్థాయి. సామాన్యులకు ఈ గణనీయమైన ఉపశమనం ప్రధానంగా ఆహార ధరల తగ్గుదల కారణంగా ఉంది. అయితే 'కోర్' ద్రవ్యోల్బణం (ఆహార, ఇంధన ధరలను మినహాయించి) స్వల్పంగా పెరిగింది. ప్రధానంగా బంగారం ధరల పెరుగుదల, గృహ ద్రవ్యోల్బణం పెరుగుదల ఇందుకు కారణం.

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్



గత కొద్ది రోజులుగా భారత్, అమెరికా మధ్య వాణిజ్యపరంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రష్యా నుంచి చమురు కోనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై అమెరికా టారిఫ్ వార్ ప్రారంభించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రతీకార సుంకాల పేరుతో 25 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. ఇక, రష్యా నుంచి చమురు కోనుగోలు చేస్తోందనే కారణంతో ట్రంప్ మరో 25 శాతం సుంకాలు విధించారుప్రస్తుతం భారత్ ఎగుమతులపై అమెరికాలో 50 శాతం సుంకాలు అమల్లో ఉన్నాం యి. అయితే భారత్-అమెరికా మధ్య ఎన్నో రోజులుగా జరుగుతున్న వాణిజ్య చర్యలు త్వరలోనే ఓ కొలిక్కి వచ్చే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఈ ట్రేడ్ డీల్‌తో భారత్‌పై అమెరికా సుంకాలు భారీగా తగ్గబోతున్నాయట. ప్రస్తుతం ఉన్న 50 శాతం నుంచి 15-16 శాతానికి తగ్గే వీలుందట. నవంబర్ 30 తర్వాత ఈ కొత్త టారిఫ్‌లు అమల్లోకి రావచ్చొని కొందరు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు ఈ ట్రేడ్ డీల్ కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకునే ప్రయత్నంలో భారత్ ఉన్నట్టు తెలుస్తోంది . ప్రస్తుతం భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా 34 శాతంగా ఉంది. రష్యా నుంచి చమురు దిగుమతులను క్రమంగా తగ్గించుకునేందుకు భారత్ అంగీకరించనుందని సమాచారం.అమెరికాలో భారీగా పండే మొక్కజొన్న దిగుమతులను చైనా ఇటీవల భారీగా తగ్గించుకుంది. దీంతో ప్రత్యామ్నాయ మార్కెట్ కోసం భారత్ వైపు అమెరికా చూస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా నుంచి సోయామీల్‌ను భారత్‌లోకి అనుమతించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఇండియాలోనే నెం.1గా మెగాస్టార్ చిరంజీవి 'మీసాల పిల్ల' సాంగ్

మెగాస్టార్ చిరంజీవి, నయనతార జంటగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ రియల్ నేమ్‌తో వస్తున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నా యి. భీమ్స్ సిసిరిలియో స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ పాట మొదట్లో విమర్శలు ఎదుర్కొ న్నప్పటికీ, ఇప్పుడు దేశవ్యాప్తంగా సెన్సేషన్‌గా మారింది. యూట్యూబ్‌లోనే కాకుండా అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫాంలలోనూ ఈ సాంగ్ నంబర్ వన్ ట్రెండింగ్‌లో నిలిచింది. యూట్యూబ్‌లో 30 మిలియన్లకు పైగా వ్యూస్, ఇన్‌స్టాగ్రామ్‌లో 30 వేలకు పైగా రీల్స్, 300 మిలియన్ వ్యూస్ ఇలా అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫాంలలో కలిపి 50 మిలియన్ం ప్లేయింగ్స్ సాధించింది. ట్రోలింగ్, మీమ్స్, నెగటివ్ కామెంట్స్ అన్నీ వచ్చినా, ఈ పాట క్రేజ్ మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. పబ్లిక్‌లో బాగా పాపులర్ అవుతూ "వింటేజ్ చిరంజీవి"ను మళ్లీ గుర్తుచేస్తోందని అభిమానులు చెబుతున్నారు. 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి భీమ్స్ ఇది కెరీర్‌లోనే అతిపెద్ద ప్రాజెక్ట్. ఉదిత్ నారాయణ్ వాయిస్‌లో వచ్చిన ఈ మాస్ నంబర్ ప్రేక్షకుల్లో ఆకట్టుకుంది. చిరంజీవి డ్యాన్స్ మూవ్స్, నయనతార స్క్రీన్ ప్రెజెన్స్, అనిల్ రావిపూడి మాస్ టచ్ అన్నీ కలసి ఈ పాట అందరి దృష్టిని ఆకర్షించేలా చేశాయి. సోషల్ మీడియాలో కొంతమంది ఈ పాటను "సీరియల్ సాంగ్" అంటూ ట్రోల్ చేసినా, అభిమానులు మాత్రం "చిరు స్టైల్ మాస్ ఎంటర్టైనర్" అంటూ సపోర్ట్ చేస్తున్నారు. ఈ సాంగ్ క్రేజ్ కారణంగా సినిమాపై అంచ నాలు మరింత పెరిగాయి. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర లో కనిపించనున్నారు. ఇప్పటికే ఆయన షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమా చారం. చిరంజీవి %-% వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చే సీన్‌లపై భారీ హైప్ ఉంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్లపై




సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. "2026 సంక్రాంతి కానుకగా వస్తున్నాం"లి అంటూ టీమ్ ఇప్పటికే ప్రకటించింది. "ట్రోలింగ్ ఎంతున్నా సరే, మెగాస్టార్ గ్రేస్‌ను ఆపలేరు. 'మీసాల పిల్ల' ఇండియాలో యునానిమస్ మ్యూజికల్ సెన్సేషన్‌గా నిలిచింది" అని చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## బన్నీ భార్య అప్పుడే తోటి కోడలిని సైడ్ చేసిందేంటి

తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న అల్లు ఫ్యామిలీ ఇంట త్వరలో శుభకార్యం జరగనుంది. అల్లు రామలింగయ్య వారసుడైన అల్లు అరవింద్ ముగ్గురు కుమారులలో ఒకరైన అల్లు శిరీష్ ఇటీవల నిశ్చితార్థం జరుపుకొని, ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. 'గౌరవం' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన శిరీష్, తర్వాత 'కొత్త జంట', 'ఏబీసీడీ', 'శ్రీరస్తు శుభమస్తు' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఇప్పటి వరకు ఆశించినంత స్థాయిలో సక్సెస్ పొందలేకపోయారు. చివరిగా వచ్చిన 'టెడ్డీ' చిత్రంతో ప్రేక్షకులను నిరాశపరిచారు. కొన్ని రోజుల క్రితం శిరీష్ తన నిశ్చితార్థాన్ని ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ వద్ద జరుపుకున్నట్లు అధికారికంగా సోషల్ మీడియాలో ప్రకటించారు. తాను నైనికాతో నిశ్చితార్థం చేసుకున్నట్లు..నైనిక చేతిని పట్టుకున్న ఫొటోని షేర్ చేస్తూ ఎమోషనల్‌గా పోస్ట్ చేశారు. ఈ వేడుకలో ఇరు కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు. వేడుక నిరాడంబరంగా జరగడం విశేషం. ఇప్పటి వరకు తన కాబోయే భార్య విషయంలో గోప్యత పాటించిన శిరీష్, ఈ దీపావళి సందర్భంగా



నైనికాను అభిమానులకు తొలిసారి పరిచయం చేశారు. అల్లు కుటుంబం మొత్తం సంబరాల్లో మునిగిపోయిన ఈ సందర్భంలో తీసిన ఫ్యామిలీ ఫొటోలో శిరీష్-నైనికా జంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అభిమానులు కామెంట్ల వర్షం కురిపించారు. అంటూ కామెంట్లు చేసారు. అయితే వేడుకకి సంబంధించిన ఫొటోలని అల్లు స్నేహా రెడ్డి తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. అనుకోకుండా నైనిక ఫొటోని రివీల్ చేయడంతో వెంటనే తన పోస్ట్ డిలీట్ చేసి ఆ తర్వాత తోటి కోడలిని సైడ్ చేసి మరో పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ .. స్నేహా రెడ్డి తెలివైనదే అని కామెంట్ చేస్తున్నారు. అయితే అప్పటికే కొందరు నైనిక ఫొటోని స్క్రీన్ షాట్ తీసి సోషల్ మీడియాలో తెగ వైరల్ చేశారు. నైనికా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కుమార్తె అని తెలుస్తుంది. ఆమె కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నచ్చితే సపోర్ట్ చేయండి తెలుగులో స్పీచ్ అదరగొట్టిన విక్రమ్ తనయుడు

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ నటించిన తాజా చిత్రం బైసన్. మారి సెల్వరాజ్ తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే తమిళంలో రిలీజైన ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఈ శుక్రవారం (అక్టోబర్ 24) తెలుగులోనూ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం (అక్టోబర్ 21) హైదరాబాద్ లో బైసన్ ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో ధ్రువ్ విక్రమ్ తెలుగులో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. 'నేను హైదరాబాద్‌లో ప్రమోట్ చేస్తున్న ఫస్ట్ మూవీ బైసన్. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా మానాన్న నిలదొక్కుకున్నారు. నేనింకా ఏమీ సాధించలేదు. మీ ఆదరణ పొందడానికి కృషి చేస్తా. తెలుగువాళు ఫుడ్, సినిమాను సెలబ్రేట్ చేస్తారు. నాకు తెలుగులో పనిచేయాలని కోరిక. బైసన్ నా కెరీర్లో కీలక సినిమా. నేను ప్రొఫెషనల్ కబడీ నేర్చుకున్నా. ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. నచ్చితే సపోర్ట్ చేయండి. సూట్‌కేస్ కొనడానికి వెళ్తే మా నాన్న విక్రమ్ గురించి పొగిడారు. అలాగే నా కొడుకు సూట్‌కేస్ కొనడానికి వెళ్తే..నా గురించి ఫ్యూచర్‌లో చెప్పుకోవాలి. మారి సినిమాలో ఉండాలంటే.. ఆ మాత్రం ఎఫెక్ట్ పెట్టాలి. ఈ సినిమాలో జూనియర్ ఆర్టిస్టులు చేయలేదు.. ఆ ప్రాంత వాసులే నటించారు. హాయ్ నాన్న డైరక్టర్ శౌర్య నాకు ఫ్రెండ్%ొ% తనే తెలుగులో నాకు రాసిచ్చారు. తమిళ్‌లో బైసన్ చాలా బాగా ఆడుతోంది. తెలుగువాళ్లు చూస్తే చాలనిపిస్తోంది. బైసన్ చూసి నాన్న ఆశ్చర్యపోయారు. తనని తాను చూసుకున్నట్టు ఫీలయ్యారు. నన్ను కొడుకులా స్క్రీన్ మీద చూడలేదు నాన్నగారు. నాకంటూ ప్రత్యేక స్థానం వచ్చేవరకు కష్టపడుతూనే ఉంటా. నాన్న డెడికేషన్, బాడీ ట్రాన్స్ ఫర్మేషన్‌కి కేరాఫ్ మా నాన్న. మారి సెల్వరాజ్ జీవితంలో చూసిందాన్నే సినిమాగా చేస్తారు. కులాల గురించి ప్రస్తావన కూడా అందుకే అంటున్న ధ్రువ్. సినిమా రోల్ ఛాలెంజింగ్‌గా ఉంటే చేస్తా. డిఫరెంట్ కేరక్టర్స్ వస్తే చేస్తా.. కానీ, మా నాన్నలాగా చేస్తానని మాత్రం అనుకోవట్లేదు. నెక్స్ట్ సినిమాకి తెలుగులో డబ్బింగ్ చెబుతా. థియేటర్లో 10, 15 సార్లు చూశాక మూవీ నుంచి డిటాచ్ అవుతా. ఈ సినిమా చేసేటప్పుడు పలుమార్లు గాయపడ్డా. ఎడమ చెయ్యి విరిగింది%ొ% మూడు పళ్లు దెబ్బతిన్నాయి. పలు గాయాలయ్యాయి' అని చెప్పుకొచ్చారు ధ్రువ్. 100 కోట్ల సార్ సినిమాను రిజెక్ట్ చేసిన టాలీవుడ్ స్టార్ ఎవరంటే?ఇక అనుపమా పరమేశ్వరన్ మాట్లాడుతూ.. 'మారి సెల్వరాజ్ ఫస్ట్ సినిమాలోనే కేరక్టర్ ఆఫర్ చేశారు. నేను ఆయన మూవీస్‌కి పెద్ద ఫ్యాన్. ప్రేమమ్ చేసినప్పుడు వర్క్ షాప్ చేసినట్టు అనిపించింది. బైసన్ చేసినప్పుడు కూడా అలాగే అనిపించింది. తమిళంలో థియేటర్లలో చాలా మంచి స్పందన వస్తోంది. ఈ నెల 24న తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ధ్రువ్ మోస్ట్ ప్యాషనేట్, హార్డ్ వర్కింగ్ యాక్టర్. సినిమా రిలీజ్‌కి ముందు నేను చెప్పిన మాటల్ని.. ఇప్పుడు జనాలు చెబుతున్నారు. సినిమా కోసం మెంటల్‌గా చాలా ప్రిపేర్ అయ్యారు. బైసన్ కోసం ఐదేళ్గా కష్టపడ్డారు. మూడేళ్లుగా కబడ్డీ ప్రాక్టీస్ చేశారు. నేను ఫొటోషూట్‌కి వెళ్లినప్పుడు ధ్రువ్‌ని గుర్తుపట్టలేదు. ఈ సినిమాలో ధ్రువ్ న్యూ వెర్షన్ కనిపిస్తుంది. అతనిని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. బైసన్ కోసం చాలా ట్యాన్ అయ్యా. తక్కువ మేకప్ అయ్యా . పొలంలో పనిచేశా, ఇటుకలు కాల్చా.. హెయిర్‌స్టైల్‌కి చాలా టైమ్ పట్టేది . ధ్రువ నాకన్నా చాలా స్వీట్. అన్నీ ఇండస్ట్రీల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం ఆనందంగా ఉంది. నా చిత్రాలు తక్కువే వచ్చాయి. పరదా ఆడనందుకు డిసప్పాయింట్ అయ్యా. పరదా నాకు చాలా స్పెషల్ బేబీ' అని అనుపమ చెప్పుకొచ్చింది.




## రమ్యకృష్ణకు లైన్ వేసిన టాలీవుడ్ హీరోలు ఎవరో తెలుసా



ఒకప్పుడు దక్షిణాదిన స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది రమ్యకృష్ణ. తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సుమారు 300 కు పైగా సినిమాల్లో నటించింది. తన అందంతో అప్పటి కుర్రకారును కట్టిపడేసింది. అలా యంగ్ ఏజ్ లో రమ్యకృష్ణ అందానికి పడిపోయిన వారిలో హీరోలు కూడా ఉన్నారట. ఈ విషయాన్ని ఆమెనే స్వయంగా వెల్లడించింది. బాహుబలిలో శివగామి పాత్రతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకున్న రమ్య కృష్ణ ఇప్పుడు సహాయక నటిగానూ మెప్పిస్తోంది. పవర్ ఫుల్ పాత్రలతో ఆడియెన్స్ ను అలరిస్తోంది. హీరో హీరోయిన్లకు తల్లిగా, అత్తగా కనిపిస్తోంది. సినిమా షూటింగులతో బిజీగా ఉండే ఆమె తాజాగా జగపతిబాబు హోస్ట్ గా వ్యవహరిస్తోన్న జయమ్ము నిశ్చయమ్మురా షోకు అతిథిగా వెళ్లింది. ఈ సందర్భంగా జగ్గు భాయ్ అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చింది. అలాగే తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకుంది. ఈ టాక్ షోలో భాగంగా జగపతి బాబు రమ్య కృష్ణకు ఒక ప్రశ్న అడిగారు.. 'నీకు చిన్నప్పట్నుంచి చాలా మంది సైట్ కొట్టడం, ప్రేమించడం, పడి దొర్లడం.. అని చెబుతుండగానే .. 'ఇన్‌క్లూడింగ్ యూ(నువ్వు కూడా)%-% అంటూ జగ్గు బాయ్ ముఖం మీదనే చెప్పేసింది (నవ్వుతూ). దీనికి జగపతి బాబు కూడా స్మైలింగ్ ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రోమోలు నెట్టింట వైరలవుతున్నాయి.జగపతిబాబు, రమ్యకృష్ణ కలిసి పలు సినిమాల్లో నటించారు. ఆయనకు ఇద్దరు, బడ్జెట్ పద్మనాభం తదితర చిత్రాల్లో హీరో, హీరోయిన్లుగా నటించారు. ఇక జగపతి బాబు ప్రస్తుతం విలన్ గా, సహాయక నటుడిగా రాణిస్తున్నారు. అలాగే టీవీ షోలకు హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఇక రమ్యకృష్ణ కూడా సహాయక నటిగా మెప్పిస్తోంది. అలాగే పలు టీవీ షోల్లోనూ సందడి చేస్తోంది. ఇక జగపతి బాబు, రమ్యకృష్ణల ముచ్చట్లకు సంబంధించిన ఫుల్ ఎపిసోడ్ ఈ ఆదివారం రాత్రి జీ తెలుగు ఛానెల్

## మీరు హీరో మెటీరియల్



డ్యూడ్ సినిమా ఈవెంట్‌లో తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్‌ని ఒక అనుచిత ప్రశ్నతో తెలుగు లేడి ఫిలిం జర్నలిస్ట్ ఇబ్బందిపెట్టిన విషయం తెలిసిందే. మహిళ జర్నలిస్ట్ ప్రదీప్ రంగనాథన్‌ని ఉద్దేశించి అడుగుతూ.. మీరు హీరో మెటీరియాలా ? మీరు హీరోలా కనిపించరు.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రశ్నకు ప్రదీప్ బదులిస్తుండగా పక్కనే ఉన్న నటుడు శరత్ కుమార్ మైక్ తీసుకుని సదరు జర్నలిస్ట్‌కి స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చాడు. మీరు ఎవరిని హీరో అని జడ్జ్ చేయకుడదు. ఇక్కడ ఉన్నవారందరూ వారికి వారు హీరోలే. సమాజంకి మంచి చేసే వ్యక్తి ఎవరైన కూడా హీరోనే అంటూ శరత్ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ వీడియో చాలా వైరల్‌గా మారింది. ముఖ్యంగా ఈ విషయంలో ప్రదీప్‌కి చాలామంది నెటిజన్లు మద్దతును తెలుపుతూ లేడి జర్నలిస్ట్‌ను తప్పుబడుతున్నారు. మరోవైపు ఆ లేడి జర్నలిస్ట్‌పై చర్యలు తీసుకోవాలంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.అయితే డ్యూడ్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకోగా.. తాజాగా ఈ మూవీ సక్సెస్ మీట్‌లో పాల్గొన్నాడు ప్రదీప్. అయితే ప్రదీప్‌ను ఉద్దేశించి ఒక తెలుగు అభిమాని మాట్లాడుతూ.. మా తెలుగు ప్రేక్షకుల తరపున మీకు ఒకటి చెప్పాలి అనుకుంటున్నాను. 'మీరు హీరో మెటీరియల్'. మిమ్మల్ని మేము లవ్ చేస్తున్నాం. అలాగే మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాం అంటూ అభిమాని చెప్పుకోచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## అందంగా అర్జున్ రెడ్డి బ్యూటీ



అందాల ముద్దుగుమ్మ షాలిని పాండే గురించి ఎంత చెప్పినా తక్కువే, ఎప్పుడూ ట్రెండీ డ్రెస్‌లలో గ్లామర్ ఒలకబోస్తూ కనిపించే ఈ ముద్దుగుమ్మ తాజాగా ట్రెడిషనల్ లుక్‌లో కనిపిస్తూ అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. పర్పుల్ కలర్ డ్రెస్‌లో తన అందంతో అందరినీ మయా చేస్తుంది.బ్యూటీ షాలిని పాండే గురిచి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది షాలిని కంటే ప్రీతిగానే చాలా మందికి పరిచయం. ఈ బ్యూటీ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవర కొండ సరసన అర్జున్ రెడ్డి సినిమాలో నటించి మెప్పించింది. ఈ మూవీలో ప్రీతి పాత్రలో తన నటనతో అదరగొట్టిందనే చెప్పాలి.బ్యూటీ షాలిని పాండే గురిచి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది షాలిని కంటే ప్రీతిగానే చాలా మందికి పరిచయం. ఈ బ్యూటీ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవర కొండ సరసన అర్జున్ రెడ్డి సినిమాలో నటించి మెప్పించింది. ఈ మూవీలో ప్రీతి పాత్రలో తన నఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఇక వరసగా ఆఫర్స్ అందుకొని, స్టార్ హీరోయిన్ గా మంచి ఫేమ్ సంపాదించుకుటుందని అందరూ అనుకున్నారు. కానీ ఈ బ్యూటీ అర్జున్ రెడ్డి తర్వాత మహానటి సినిమాలో నటించింది. కానీ ఈ మూవీ ద్వారా ఈ ముద్దుగుమ్మ అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది.ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఇక వరసగా ఆఫర్స్ అందుకొని, స్టార్ హీరోయిన్ గా మంచి ఫేమ్ సంపాదించుకుటుందని అందరూ అనుకున్నారు. కానీ ఈ బ్యూటీ అర్జున్ రెడ్డి తర్వాత మహానటి సినిమాలో నటించింది. కానీ ఈ మూవీ ద్వారా ఈ ముద్దుగుమ్మ అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది.తర్వాత తెలుగులో వచ్చిన పలు సినిమాల్లో నటించి మెప్పించినప్పటికీ అనుకున్న స్థాయిలో మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. దీంతో ఈ చిన్నది ఆఫర్స్ కోసం బాలీవుడ్ చెక్కేసింది. అక్కడే పలు సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత తెలుగులో వచ్చిన పలు సినిమాల్లో నటించి మెప్పించినప్పటికీ అనుకున్న స్థాయిలో మాత్రం గుర్తింపు సంపాదించుకోలేక పోయింది. దీంతో ఈ చిన్నది ఆఫర్స్ ఇక ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ తన గ్లామర్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ట్రెండీ వేర్ డ్రెసెస్‌లా తన క్యూట్ నెస్‌లో అందరినీ మాయ చేస్తుంటుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నిది తాజాగా పర్పుల్ కలర్ లెహెంగాలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.ఇక ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ తన గ్లామర్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ట్రెండీ వేర్ డ్రెసెస్‌లా తన క్యూట్ నెస్‌లో అందరినీ మాయ చేస్తుంటుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నిది తాజాగా పర్పుల్ కలర్ లెహెంగాలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.పర్పుల్ కలర్ లెహెంగాలో తన అందంతో చంపేస్తున్న ఈ ముద్దుగుమ్మ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన వారందరూ, క్యూట్, బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com